RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ 18 ఆగస్ట్ 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:69

# మన బిడ్డలను ప్రపంచంలోనే గొప్పస్థాయిలో చూడాలి: రేవంత్‌రెడ్డి











**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**సనత్ నగర్ టిమ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రజా ప్రభుత్వం వ్యవసాయం, మహిళా సంక్షేమంతో పాటు విద్య, వైద్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంది

మన బిడ్డలను ప్రపంచంలోనే గొప్ప స్థానాల్లో చూడాలని నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకున్నాం

నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ, జపాన్ దేశాల్లోనూ అవకాశాలు మెండుగా ఉన్నాయి

ఈరోజుల్లో ప్రైవేటు వైద్యం అత్యంత ఖరీదుగా మారింది

అందుకే పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు టిమ్స్ ను ప్రతంభించుకున్నాం

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు ఆరోగ్యశ్రీ కోసం రూ.2700 కోట్లు ఖర్చు చేశాం

సీఎంఆర్ఎఫ్ కోసం రూ. 2526 కోట్లు ఖర్చు చేశాం ఇప్పటి వరకు రూ. 5226 కోట్లు పేదల ఆరోగ్యం కోసం ఖర్చు చేశాం

రెండేళ్లలో రూ.21,800 కోట్లు వైద్య ఆరోగ్య శాఖ కోసం ఖర్చు చేశాం

ఉస్మానియా ఆసుపత్రి శిథిలావస్థకు చేరితే.... పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు కొత్త ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించాలని ప్రయత్నించలేదు

టిమ్స్ ఆసుపత్రులు, వరంగల్ ఆసుపత్రికి కేవలం టెంకాయకొట్టి వదిలేశారు

మేం అధికారంలోకి వచ్చాక సనత్ నగర్, ఎల్బీ నగర్, అల్వాల్ టిమ్స్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం

ఇవన్నీ పూర్తయితే 10 వేల పడకల ఆసుపత్రులు అందుబాటులోకి వస్తాయి

2027, డిసెంబర్ 9 వరకు ఉస్మానియా, ఎల్బీ నగర్, అల్వాల్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేస్తాం

ఒక్కో ఆసుపత్రికి ఒక్కో డైరెక్టర్ ను నియమించి పర్యవేక్షిస్తాం

కార్పొరేట్ తరహాలో ఆసుపత్రుల నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకుంటాం

ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండెంట్ లు ఉండేదుకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తాం

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అదనంగా సమయాన్ని కేటాయించే సూపర్ స్పెషాలిటీ వైద్యులకు ప్రోత్సహకాలను అందిచేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నా

పేదలకు వైద్యం అందించేందుకు ప్రజా ప్రభుత్వం ఉంది.. మా రేవంతన్న ఉన్నాడు అనేలా ప్రజలకు నమ్మకం కలిగించండి

మేం టిమ్స్ ను ప్రారంభిస్తామని చెప్పగానే కొందరు పగటి వేషగాళ్లల్లా వచ్చి తిరిగి పోతున్నారు కేటీఆర్ వచ్చి ఇది తామే కట్టామని చెప్పి వెళ్లారు.

వెనక ఉన్న మెంటల్ హాస్పిటల్ కు వెళ్లి పేషంట్లకు టిమ్స్ లు కట్టింది నేనే నన్ను గుర్తుపట్టలేదా అని కేటీఆర్ అడిగాడట

అక్కడ ఉన్న రోగి ఊకో బిడ్డా నేను కూడా మొదట్లో అలాగే మాట్లాడేవాడిని.. రాను రాను వాడే తగ్గిపోతది అని చెప్పాడట..

మీరు కడితే పదేళ్లలో ప్రారంభించడానికి సమయం దొరకలేదా?

మీ కుటుంబమే అధికారంలో వున్నపుడు ఎందుకు రిబ్బన్ కట్ చేయలేదు?

మీరు ఎర్రవెల్లి, జన్వాడ, మొయినాబాద్, శంకర్ పల్లి ఫామ్ హౌసులు నిర్మించుకునేందుకు ఒక్క క్షణం కూడా ఆలస్యం కానివ్వలేదు

కానీ పేదలకు వైద్యం అందించే ఆసుపత్రులు పూర్తి చేయాలని ఆలోచన రాలేదా?

ఇకనైనా ఆత్మ పరిశీలన చేసుకోండి..

నియోజకవర్గానికో పది, 20 కోట్లు ఖర్చు చేసి సేవ చేస్తే మీ పాపాలు కొంతైనా తగ్గుతాయి

కానీ అబద్ధపు ప్రచారాలతో ఏదో చేయాలనుకుంటే ప్రజలు నమ్మరు

కెసీఆర్, కేటీఆర్ 2034 వరకు మారకూడదని, ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా వాళ్లు అబద్ధాలు చెప్పడం మాననంత కాలం నేను ఇలాగే నిజాలు చెబుతూనే ఉంటాసనత్ నగర్ లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి టిమ్స్ హాస్పిటల్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

## మంత్రి సీతక్క చొరవతో అంగన్‌వాడీ సిబ్బందికి పెరిగిన రిటైర్మెంట్ బెనిఫిట్స్

**60 ఏళ్లు దాటిన వారు స్వచ్ఛందంగా వైదొలిగినా ప్రయోజనం**

**ఇప్పటివరకు 2,572 మందికి రూ.15.61 కోట్ల చెల్లింపు**



అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు ప్రభుత్వం పెంచిన సర్వీస్ ఎండ్ బెనిఫిట్స్ అందిస్తోంది. 65 ఏళ్ల వయస్సులో రిటైర్ అయిన వారికి పెంచిన మొత్తంతో పాటు, 60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారు స్వచ్ఛందంగా విధుల నుంచి వైదొలిగినా ఈ ప్రయోజనాలు వర్తింపజేస్తూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేస్తోంది.

మిగతా 2 లో

## జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీతో 2 లక్షల మందికి ఉపాధి

వార్తా 2 లో

మంగళవారంనాడు ఉదయం 11.30 గంటలకు శాసన మండలి ఎథిక్స్ కమిటీ సమావేశం కమిటీ ఛైర్మన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన కౌన్సిల్ కాన్ఫరెన్స్ హాల్ లో జరుగుతుంది.

ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు , మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ సభ్యులు పాల్గొంటారు..



## కలెక్టర్ ను కుర్చీలో కూర్చోబెట్టి సన్మానించిన ముఖ్యమంత్రి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 17** కలెక్టరేట్‌ములుగు నూతన కలెక్టరేట్ ఐడీఓసీ భవనం ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి ప్రత్యేకతను చాటుకున్నారు. నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్వయంగా కలెక్టర్‌ను కలెక్టర్ చైర్‌లో కూర్చోబెట్టి, పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.

అధికార పదవికి గౌరవం ఇస్తూ.. ప్రజా సేవలో మరింత అంకితభావంతో పనిచేయాలని ప్రోత్సహించిన సీఎం తీరు అక్కడున్న వారిని ఆకట్టుకుంది. ముఖ్యమంత్రి స్వయంగా కలెక్టరను కుర్చీలో ఆసీనులను చేసి అభినందించడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందిముఖ్యమంత్రి వెంట మంత్రులు శ్రీనివాస్ రెడ్డి సీతక్క నరేందర్ మందుల సోయల్ ఎంపీ బలరాం నాయక్ ఎస్పి బిఫ్ తదితరులు పాల్గొన్నారు

## సత్తుపల్లి ట్రంక్ భూసేకరణకు రూ.45 కోట్లు

**ఈ సీజన్‌లోనే ఆయకట్టుకు గోదావరి జలాలు**

**532 ఎకరాల భూసేకరణకు నిధులు విడుదల**

**పనులు వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల ఆదేశం**




మిగతా 2 లో

**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 17:** సీతారామ ప్రాజెక్టు ద్వారా సత్తుపల్లి ట్రంక్ పరిధిలోని ఆయకట్టు రైతులకు సాగునీరు అందించే ప్రక్రియలో కీలక ముందడుగు పడింది. మూడో పంప్‌హౌస్ నుంచి నాలుగో పంప్‌హౌస్ మధ్య అవసరమైన 532 ఎకరాల భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 45 కోట్లు విడుదల చేసింది. దమ్మపేట, అశ్వారావుపేట మండలాల పరిధిలో ఈ భూములను సేకరించనున్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో భూసేకరణకు నిధుల విడుదలకు మార్గం సుగమమైంది. గురువారం నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి భూసేకరణకు నిధులు మంజూరు చేయాలని తుమ్మల కోరగా, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిధులు విడుదల చేసింది.

ప్రజాబలం

18 ఆగస్ట్ 2026 మంగళవారం

# ఎన్డీయేకు ఊపిరి...

దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన నేషనల్ డెమొక్రటిక్ అలైన్స్ ప్రభుత్వం, పాలనను మరింత సమర్థవంతంగా, మిత్రపక్షాల మధ్య ఎటువంటి మనస్పర్థలు లేకుండా నడిపించాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా గతంలో ఎన్డీఏ ఉన్న కన్వీనర్ వ్యవస్థను పునరుద్ధరించాలని బీజేపీ భావిస్తోంది. ఈ ప్రతిపాదనకు ప్రధాని నరేంద్ర మోదీ సానుకూలంగా స్పందించి, గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. 2024లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సొంతంగా మేజిక్ ఫిగర్‌ను దాటలేకపోయింది. ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వం 293 మంది ఎంపీల మద్దతుతో నడుస్తోంది. ఇందులో తెలుగుదేశం పార్టీ 16 సీట్లు, జనతాదళ్ యునైటెడ్12 సీట్లు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయి. పదేళ్లలో బీజేపీకి సొంతంగా మెజారిటీ ఉండటంతో నిర్ణయాలన్నీ ఏకపక్షంగా సాగాయి. కానీ ఇప్పుడు సమ్మతి రాజకీయాల కాలం నడుస్తోంది. మిత్ర పక్షాల డిమాండ్లు, రాష్ట్రాల ప్రయోజనాలు, కేంద్ర ప్రభుత్వ విధానాల మధ్య సరైన కమ్యూనికేషన్ ఉండేలా చూడటమే ఈ కన్వీనర్ నియామకం వెనుక ఉన్న ఉద్దేశం. అత్యున్నత బాధ్యతాయుతమైన పదవికి ఇద్దరు సీనియర్ నాయకుల పేర్లు గట్టిగా వినిపిస్తున్నాయి. ఇందులో మొదటి పేరు చంద్రబాబు నాయుడు. దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు జాతీయ స్థాయిలో బలమైన నెట్‌వర్క్ ఉంది. గతంలో నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్ వంటి కూటములను నడిపించిన చారిత్రక అనుభవం ఆయన సొంతం. దక్షిణాది, ఉత్తరాది పార్టీలతో ఆయనకు ఉన్న సత్సంబంధాలు కూటమికి అదనపు బలం ఇస్తాయని బీజేపీ భావిస్తోంది. రెండో పేరు నితీష్ కుమార్. హిందీ హార్ట్‌లాండ్‌గా పిలిచే ఉత్తర భారత్ రాజకీయాల్లో నితీష్ కుమార్ మాస్టర్ మైండ్. బిహార్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘ అనుభవం, ఇతర ప్రాంతీయ పార్టీలతో సమన్వయం చేయగల నైపుణ్యం ఆయనకు ఉన్నాయి. ప్రధాని మోదీతో ఆయనకు ఉన్న ప్రత్యేక అనుబంధం కూడా ఇక్కడ కలిసి వచ్చే అంశం. ఢిల్లీలో త్వరలోనే ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల మెగా సమావేశం జరగనుంది. ప్రధాని మోదీ ఇప్పటికే ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపినందున, ఈ సమావేశంలోనే అధికారికంగా కన్వీనర్ పేరును ప్రకటించే అవకాశం ఉందని పొలిటికల్ సర్కిల్స్ చెబుతున్నాయి.ఎన్డీయే కన్వీనర్‌గా ఎన్నికయ్యే వ్యక్తి కేవలం ఒక ప్రతినిధి మాత్రమేకాదు. కూటమిలోని అన్ని పార్టీలను ఏకతాటిపైకి తెచ్చే వారధిగా వ్యవహరిస్తారు. మిత్రపక్షాల మధ్య వచ్చే చిన్నపాటి విభేదాలను చర్చల ద్వారా ప్రాథమిక దశలోనే పరిష్కరించాలి. ఉభయ సభల్లో బిల్లులు పాస్ చేసే సమయంలో భాగస్వామ్య పక్షాలన్నీ ఒకే మాటపై ఉండేలా చూడాలి. వివిధ రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటును సజావుగా పూర్తి చేయడం వీరి విధి. ఈ ప్రతిష్టాత్మక నేషనల్ డెమొక్రటిక్ ఫ్రంట్ కన్వీనర్ పదవికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో పాటు, జేడీయూ అధినేత, బీహార్ మాజీ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పేర్లు జాతీయ స్థాయిలో బలంగా వినిపిస్తున్నాయి. గతంలో కేంద్రంలో కూటమి ప్రభుత్వాలను నడిపించిన అపార అనుభవం, ప్రాంతీయ పార్టీలను ఏకతాటిపైకి తెచ్చిన ట్రాక్ రికార్డ్ ఉన్న చంద్రబాబు వైపు మెజారిటీ పార్టీలు మొగ్గు చూపే అవకాశం ఉందని తెలుస్తోందిఅయితే కూటమిలోని అందరు భాగస్వామ్య నేతలతో చర్చించి, అందరికీ ఆమోదయోగ్యుడైన మరో సీనియర్ నేత పేరును కూడా పరిశీలించే అవకాశం లేకపోలేదు. కేంద్రంలో మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత వివిధ రాష్ట్రాల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, కూటమి పార్టీల మధ్య ఎప్పటికప్పుడు చర్చలు జరపడానికి ఒక ప్రత్యేక యంత్రాంగం అవసరమని ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. త్వరలోనే జరగబోయే ఎన్డీయే అగ్రనేతల ప్రత్యేక భేటీలో ఈ కన్వీనర్ నియామకంపై అధికారికంగా ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దేశ రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న ఈ పరిణామం చర్చనీయాంశంగా మారింది.ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, బిహార్ వంటి రాష్ట్రాలు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల విషయంలో ఈ పదవి చాలా కీలకం కానుంది. రాష్ట్రాల్లోని సమస్యలై నేరుగా కేంద్రమంత్రులు, హోంమంత్రితో చర్చించి నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు ఉంటుంది.

# జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీతో 2 లక్షల మందికి ఉపాధి



జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులన్నీ 2028 మార్చి వరకు పూర్తి చేస్తామని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.

3,245 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న ఈ పారిశ్రామిక వాడకు రూ.15 వేల కోట్ల పెట్టుబడులు వచ్చేలా లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆయన చెప్పారు. సోమవారం నాడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయెల్ లు న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (NICDIT) వీడియో కాన్ఫరెన్సులో శ్రీధర్ బాబు సచివాలయం నుంచి వర్చువల్ గా పాల్గొన్నారు.

వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పరిశ్రమల మంత్రులు ఈ వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. జహీరాబాద్ స్మార్ట్ సిటీలో పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైతే ప్రత్యక్షంగా, పరోక్షంగా రెండు లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని శ్రీధర్ బాబు వివరించారు. ఈ స్మార్ట్ సిటీలో భూమి రూపంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా 51 శాతం ఉండగా, కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పనులకు నిధులు అందజేస్తోంది.

ఇప్పటికే స్పెషల్ పర్పస్ వెహికల్ (SPV) కు అభివృద్ధి ప్రణాళికను అందజేసినట్టు శ్రీధర్ బాబు తెలిపారు. ఇంజనీరింగ్, ప్రొక్యూర్ మెంట్, కన్ స్ట్రక్షన్ (ఇపిసి) పద్ధతిలో జరగుతున్న పనులు ముందుగా నిర్ణయించిన సమయానికి పూర్తవుతాయిని శ్రీధర్ బాబు వెల్లడించారు. నీటి సరఫరా పనుల టెండర్ల ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. విద్యుత్తు సరఫరా పనులను కూడా గడువులోగా పూర్తి చేస్తామని వివరించారు.

భవ్య (Bharat Audyogik Vikas Yojna) పథకం కింద కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 100 ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల్లో నాలుగింటిని తెలంగాణాకు కేటాయించాలని మంత్రి పీయూష్ గోయెల్ ను కోరారు. వీడియో కాన్ఫరెన్సులో టిజిఐఐసి ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య, పరిశ్రమల కమిషనర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ట్రంక్ భూసేకరణకు రూ.45 కోట్లు

మొదటి పేజీ తరువాయి

భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, మూడో పంప్‌హౌస్ నుంచి నాలుగో పంప్‌హౌస్ ద్వారా నీటిని విడుదల చేసేందుకు అవసరమైన పనులను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. ఈ సీజన్‌లోనే ఆయకట్టుకు సాగునీరు అందించేలా ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

1.50 లక్షల ఎకరాలకు సాగునీరు

సీతారామ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే దమ్మపేట, అశ్వారావుపేట, సత్తుపల్లి తదితర మండలాలకు గోదావరి జలాలు చేరనున్నాయి. ప్రాజెక్టు ద్వారా సుమారు 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. దీంతో వర్షాధారంగా పంటలు సాగు చేస్తున్న రైతులకు ప్రయోజనం చేకూరనుంది. వర్షాభావ పరిస్థితుల్లోనూ సాగుకు సీతారామ జలాలు భరోసా కల్పించనున్నాయి.

## సీఎం, డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు

సత్తుపల్లి ట్రంక్ భూసేకరణకు రూ.45 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూసేకరణ, పైప్‌లైన్, పంప్‌హౌస్ తదితర పనులను సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసి గోదావరి జలాలను ఆయకట్టుకు చేర్చాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# మంత్రి సీతక్క చొరవతో అంగన్‌వాడీ సిబ్బందికి పెరిగిన రిటైర్మెంట్ బెనిఫిట్స్

మొదటి పేజీ తరువాయి

2023లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం అంగన్‌వాడీ టీచర్లకు రూ.1 లక్ష, అంగన్‌వాడీ హెల్పర్లు, మినీ అంగన్‌వాడీ వర్కర్లకు రూ.50 వేలుగా ఉన్న సర్వీస్ ఎండ్ బెనిఫిట్స్‌ను మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో 2025 మే 30న ప్రజా ప్రభుత్వం పెంచింది. కొత్త ఉత్తర్వుల ప్రకారం 65 ఏళ్ల వయస్సులో వైదొలిగే అంగన్‌వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, అంగన్‌వాడీ హెల్పర్లకు రూ.1 లక్ష చొప్పున అందిస్తున్నారు.

అదే విధంగా 60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు స్వచ్ఛందంగా విధుల నుంచి వైదొలిగిన సందర్భంలో కూడా అంగన్‌వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, హెల్పర్లకు రూ.1 లక్ష చొప్పున వాలంటరీ డిస్‌ఎంగేజ్‌మెంట్ బెనిఫిట్ అందించే అవకాశం కల్పించారు.

రూ.15.61 కోట్లు చెల్లింపు

2026--27 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మొత్తం 2,572 మంది అంగన్‌వాడీ సిబ్బంది ఖాతాలకు రూ.15,61,10,000 సర్వీస్ ఎండ్ బెనిఫిట్స్‌గా చెల్లించారు. ఇందులో 473 మంది అంగన్‌వాడీ టీచర్లకు రూ.4.73 కోట్లు, 1,930 మంది అంగన్‌వాడీ హెల్పర్లకు రూ.9.65 కోట్లు చెల్లించారు. పెంచిన బెనిఫిట్స్ ప్రకారం మరో 14 మంది అంగన్‌వాడీ టీచర్లకు రూ.28 లక్షలు, 59 మంది అంగన్‌వాడీ హెల్పర్లకు రూ.59 లక్షలు అందించారు. గతంలో అమల్లో ఉన్న ఉత్తర్వుల ప్రకారం మరో 96 మంది అంగన్‌వాడీ సిబ్బందికి రూ.36.10 లక్షలు చెల్లించారు. గత ప్రభుత్వంలో రిటైర్ అయిన అంగన్వాడీ సిబ్బందికి సైతం ఈ ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించింది.

అంగన్‌వాడీ సిబ్బందికి పదవీ విరమణ అనంతరం ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, దీర్ఘకాలంగా సేవలందించిన వారికి గౌరవప్రదమైన ప్రయోజనాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకుంది.

# కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌పై బీఆర్ఎస్ ఆగ్రహం

## పేదల సంక్షేమంతో చెలగాటమాడితే సహించం:బీఆర్ఎస్ హెచ్చరిక

తాండూర్: ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక, గతంలో అమలులో ఉన్న సంక్షేమ పథకాలను సైతం కొనసాగించలేని దుస్థితికి చేరిందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కొత్త పథకాలు ప్రారంభించడం చేతకాకపోగా.. పేదలకు అండగా ఉన్న పథకాలకు కూడా ఎసరు పెట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు సోమవారం తాండూర్ మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలు భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం తాండూర్ ఐబీ జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఎంతో అండగా నిలిచాయని తెలిపారు. అలాంటి పథకాలను మరింత బలోపేతం చేయాల్సింది పోయి వాటిని నిలిపివేసే కుట్రలు చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఉన్న పథకాన్ని కూడా సక్రమంగా కొనసాగించలేని పరిస్థితికి రావడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను నిలిపివేస్తే పేద కుటుంబాలపై ఆర్థిక భారం పెరిగి, ఆడపిల్లల పెళ్లిళ్లు మరింత భారంగా మారతాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కదానినీ పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోతోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. కొత్త పింఛన్లు మంజూరు చేయకుండా రేపు.. మాపు అంటూ కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాటలతో కాలం వెళ్లదీస్తున్న ప్రభుత్వం.. గతంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను మాత్రం నిర్వీర్యం చేయాలని చూస్తోందని విమర్శించారు.రైతు బీమా విషయంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. కనీస ప్రీమియం చెల్లించకుండా రైతు కుటుంబాలకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాలను కొనసాగించామని.. ప్రస్తుత ప్రభుత్వం మాత్రం పేదలు, రైతులకు అండగా ఉన్న పథకాలను ఒక్కొక్కటిగా నీరుగారుస్తోందని విమర్శించారు.పేదల సంక్షేమంతో చెలగాటమాడితే చూస్తూ ఊరుకోం. సంక్షేమ పథకాలను నిలిపివేస్తే ప్రజల తరఫున బీఆర్ఎస్ మరింత పెద్ద ఎత్తున పోరాటం చేస్తుంది అని నాయకులు హెచ్చరించారు.ధర్నా, రాస్తారోకో అనంతరం బీఆర్ఎస్ నాయకులు మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ ప్రజా ఫిర్యాదుల విభాగంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను వెంటనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బ దత్తుమూర్తి, నాయకులు పూసాల ప్రణయ్ కుమార్, మంగపతి సురేష్ బాబు, గట్టు సంతోష్ కుమార్, ఎలుక రామచందర్, మాసాడి శ్రీరాములు, బోడ సతీష్, జాడి పోశం, అడ్వాల సత్యనారాయణ, బాబుఖాన్, ఇక్బాల్, చింటూ, దుగ్యాల ప్రదీప్ రావు, క్రాంతి కుమార్, శ్రీనివాస్, చోదన్, కోల జ్యోతి, ఎరుకల రాజమణి, గుండేటి లక్ష్మితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా మండల స్థాయి ప్రజావాణి

**565 మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో మండల స్థాయి ప్రజావాణి**
**మొత్తం 5,410 వినతుల స్వీకరణ -- 10,753 మంది అధికారుల హాజరు**
**జిన్నారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలోనూ ప్రజావాణి నిర్వహణ**
**ప్రజావాణి రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి కే. విద్యాసాగర్**



రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం విజయవంతమైంది. ప్రజల సమస్యలను వారి మండల స్థాయిలోనే నేరుగా స్వీకరించి, వాటికి పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.

రాష్ట్రంలోని మొత్తం 565 మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో మండల స్థాయి ప్రజావాణి నిర్వహించగా, సంగారెడ్డి జిల్లాలోని జిన్నారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 566 మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించినట్లయిందని ప్రజావాణి రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి కే. విద్యాసాగర్ తెలిపారు.

5,410 వినతుల స్వీకరణ

మండల స్థాయి ప్రజావాణికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి మొత్తం 5,410 వినతులు (పిటిషన్లు) అందాయి. ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి నేరుగా తీసుకువచ్చి, వాటి పరిష్కారం కోసం వినతులను సమర్పించారు.

ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని అధికారులు స్వీకరించి, సమస్య స్వభావాన్ని పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకునే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రజావాణి కోసం అధికారులు శాఖ వారిగా డెస్క్ లు, హెల్ప్ డెస్క్ ను, మంచినీటి సౌకర్యాలు కల్పించారు.

10,753 మంది అధికారులు హాజరు

మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 10,753 మంది అధికారులు హాజరయ్యారు. ప్రజలు సమర్పించిన వినతులను నేరుగా స్వీకరించడంతో పాటు, ఆయా సమస్యలకు సంబంధించిన వివరాలను తెలుసుకుని పరిష్కారానికి అవసరమైన చర్యలపై అధికారులు దృష్టి సారించారు.

జిల్లాల వారీగా వినతుల స్వీకరణ

రాష్ట్ర వ్యాప్తంగా ఒక జిల్లాకు సగటున 164 వినతులు అందాయి.

జిల్లాల వారీగా అత్యధికంగా వినతులు అందిన జిల్లాగా కరీంనగర్ జిల్లా నిలిచింది. కరీంనగర్ జిల్లాలో మొత్తం 704 వినతులు స్వీకరించబడ్డాయి.

అలాగే, ఒక మండలానికి సగటున అత్యధిక వినతులు అందిన జిల్లాగా కూడా కరీంనగర్ జిల్లా ముందంజలో ఉంది. కరీంనగర్ జిల్లాలో ఒక్కో మండలానికి సగటున 47 వినతులు అందాయి.

ప్రజలకు మరింత చేరువగా ప్రజావాణి

మండల స్థాయిలోనే ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించడం ద్వారా సమస్యల పరిష్కార ప్రక్రియను ప్రజలకు మరింత చేరువ చేయడం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా లేదా రాష్ట్ర స్థాయి కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానిక స్థాయిలోనే సంబంధిత అధికారులకు తమ సమస్యలను వివరించే అవకాశం మండల స్థాయి ప్రజావాణి ద్వారా లభించింది.

ప్రజల నుంచి వచ్చిన వినతులను సంబంధిత శాఖలకు పంపించి, వాటిని పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోనున్నారు.

ప్రజలు, అధికారుల నుంచి విశేష స్పందన

మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి, అధికారుల నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వినతులు సమర్పించగా, అధికారులు కూడా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేశారు.

మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 566 మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడి, 5,410 వినతులు స్వీకరించబడ్డాయి. ప్రజలు మరియు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

మండల స్థాయిలోనే ప్రజల సమస్యలను స్వీకరించి, వాటికి వేగవంతమైన పరిష్కారం అందించడమే ప్రజావాణి ప్రధాన లక్ష్యం.

# చేయూత పథకం కింద కొత్త పెన్షన్లు... జిల్లా కలెక్టర్ ప్రదీప్ జైన్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 17(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/జిల్లాలో చేయూత పెన్షన్ పథకం కింద అర్హులైన లబ్ధిదారుల నుంచి కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ, నమోదు ప్రక్రియ ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు,ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, అర్హత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, డయాలసిస్ మరియు ఫైలేరియా బాధితులు కొత్త పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు,కొత్త పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే అర్హులైన లబ్ధిదారులు తమ ఆధార్ కార్డు వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు, కుటుంబ వివరాలు, అర్హతకు సంబంధించిన ధ్రువపత్రాలు, ఇతర అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు,లబ్ధిదారుల దరఖాస్తులను సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాలు/మున్సిపల్ కార్యాలయాల ద్వారా చేయూత పోర్టల్‌లో నమోదు చేయడం జరుగుతుందనీ ,దరఖాస్తుల పరిశీలన అనంతరం ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశిత అర్హత ప్రమాణాల ప్రకారం అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేయబడుతుందని పేర్కొన్నారు, జిల్లాలోని అర్హులైన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, అవసరమైన పత్రాలతో తమకు సంబంధించిన మండల/మున్సిపల్ కార్యాలయాలలో సంప్రదించి కొత్త పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ముదురుతున్న వందే మాతరం వివాదం

లక్నో, ఆగస్టు 17, (న్యూస్ పల్స్) జాతీయ గేయం వందేమాతరం ఆలాపన విషయంలో కాంగ్రెస్ వివాదంలో ఇరుక్కుంది. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలపై దుమారం రేగింది. జాతీయ పతాక ఆవిష్కరణ సందర్భంగా వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలాపించకుండా, ఆ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ మధ్యలోనే అడ్డుకున్నారని, ఆపేయమన్నారని విమర్శలు వచ్చాయి. సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి, ఆ పార్టీ నేతలకు, జాతీయ అధ్యక్షుడికి పూర్తి వందేమాతరం ఆలాపించడానికి ఇష్టపడుతున్నట్లు లేదని బీజేపీ విరుచుకుపడుతోంది. కొందరి ఆలోచనా ధోరణి 1947 కి పూర్వం ఎలా వుందో ఆ తర్వాత అలాగే వుందని కూడా విరుచుకుపడుతున్నారు.అలాగే రాజకీయాలకు అతీతులైన వ్యక్తులు కూడా ఈ పరిణామంపై స్పందిస్తున్నారు.బంకిం చంద్ర చటోపాధ్యాయ వారసుడైన సుమిత్రో చటర్జీ కూడా స్పందించారు. జాతీయ గీతం ప్రసారమవుతుండగా గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తమలో తాము మాట్లాడుకోవడం తన కుటుంబాన్ని "బాధించిందని" ఆయన పేర్కొన్నారు.అయితే ఈ విమర్శలను కాంగ్రెస్ ఖండిస్తోంది."వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్న సమయంలో ఖర్గే నిలబడి ఉన్నారు.. ఆయనకు కుర్చీ వేయాలని మాత్రమే సోనియా సైగ చేశారు. అంతేకానీ.. పూర్తిగేయాన్ని ఆపేయాలని ఆమె కోరలేదు." అని కాంగ్రెస్ వివరించింది. ఈ వివాదంపై స్పందించిన సీనియర్ నేత జైరాం రమేశ్.. "1937, అక్టోబరు 28న కోల్‌కతాలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో వందేమాతరం గేయంలోని ప్రారంభ చరణాలను మాత్రమే ఆలపించాలని మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్, రవీంద్రనాథ్‌ఠాగూర్ వంటి పెద్దలు నిర్ణయించారు." అని గుర్తు చేశారు. అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ ప్రతికార్యక్రమంలోనూ వందేమాతరం ఆలపిస్తోందని, దీనిపై వివాదం లేదని, వారు సృష్టించారని స్పష్టం చేశారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల పై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోంది

**పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసే కుట్రలను అడ్డుకుంటాం: ఎమ్మెల్యే చింత ప్రభాకర్**






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 17(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/తెలంగాణలో పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ఆర్థిక భరోసాకు ప్రతీకగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసి రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆరోపించారు,బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు,అనంతరం ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ పాండుకు వినతిపత్రం అందజేశారు.

ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ...

హైకోర్టు తీర్పును సాకుగా చూపిస్తూ లక్షలాది పేద కుటుంబాలకు అండగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎత్తివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు.,"కేసీఆర్ ఒక మేనమామలా పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచారు. దాదాపు 3 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు సుమారు రూ.13 వేల కోట్ల మేర ఆర్థిక సహాయం అందించారు. కోవిడ్ వంటి తీవ్రమైన ఆర్థిక సంక్షోభ సమయంలో కూడా పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం అండగా నిలిచింది" అని అన్నారు,కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వల్ల పేద కుటుంబాల్లో పెళ్లి భారం తగ్గిందని, అనేకమంది ఆడబిడ్డలు తమ విద్యను కొనసాగించేందుకు కూడా అవకాశం ఏర్పడిందని తెలిపారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ పథకం గొప్ప భరోసాగా నిలిచిందన్నారు. ఈ పథకానికి జాతీయస్థాయిలో కూడా ప్రశంసలు లభించాయని పేర్కొన్నారు,"ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మితో పాటు ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయకపోగా, ఇప్పటికే అమల్లో ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల భవిష్యత్తునే ప్రశ్నార్థకం చేసింది" అని చింత ప్రభాకర్ మండిపడ్డారు,"కళ్యాణ లక్ష్మి ఏమైంది? షాదీ ముబారక్ ఏమైంది? పెండింగ్‌లో ఉన్న ఆన్‌లైన్ దరఖాస్తుదారులకు ఆర్థిక సహాయం ఎప్పుడు అందిస్తారు? ఎన్నికల్లో హామీ ఇచ్చిన తులం బంగారం ఎప్పుడు ఇస్తారు?" అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన అనేకమంది లబ్ధిదారులు తమకు రావాల్సిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సాయం కోసం ఇప్పటికీ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు,కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తుందని చింత ప్రభాకర్ స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ...

"కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ఉండకూడదు, ప్రజలకు మేలు జరగకూడదనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపివేసేందుకు కుట్ర చేస్తోంది" అని ఆరోపించారు,ప్రభుత్వం కావాలనే కేసు విషయంలో సరైన విధంగా స్పందించకుండా ఇప్పుడు హైకోర్టు తీర్పును సాకుగా చూపిస్తోందని విమర్శించారు,"కళ్యాణ లక్ష్మి అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు దారుణం. పలుమార్లు గడువు లభించినప్పటికీ ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదు? పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన ఇంత కీలకమైన పథకం విషయంలో ప్రభుత్వం సరైన వాదనలు ఎందుకు వినిపించలేదు?" అని ప్రశ్నించారు.

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ...

"ముఖ్యమంత్రి, మంత్రులు లేదా ప్రభుత్వానికి సంబంధించిన కీలక కేసుల్లో ప్రైవేట్ న్యాయవాదుల సేవలు తీసుకునే ప్రభుత్వం, పేద ఆడబిడ్డల హక్కులకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి విషయంలో మాత్రం ఎందుకు సరిగ్గా స్పందించలేదు?" అని ప్రశ్నించారు,ప్రభుత్వం కావాలనే ఆలస్యం చేసి, ఇప్పుడు హైకోర్టు తీర్పును సాకుగా చూపిస్తూ పథకాన్ని నిలిపివేసిందని ఆరోపించారు"లక్షలాది పేద కుటుంబాలకు అండగా నిలిచిన ఇలాంటి పథకాలను రద్దు చేసే ప్రయత్నాలను అడ్డుకోవడం ప్రతిపక్షంగా మా బాధ్యత. ఎన్నికల ముందు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఆ హామీని అమలు చేయకుండా ఇప్పుడు పేద ఆడబిడ్డలను మోసం చేస్తోంది" అని అన్నారు,"కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసే ప్రయత్నం చేస్తే పేద ఆడబిడ్డలు,వారి కుటుంబాలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారు" అని చంటి క్రాంతి కిరణ్ హెచ్చరించారు,కళ్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి.. పేదింటి ఆడబిడ్డల హక్కులను కాపాడాలి.. పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే ఆర్థిక సాయం అందించాలి అని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

# కూటమిలో ఏం జరుగుతోంది

విజయవాడ, ఆగస్టు17, తెలుగు రాష్ట్రాల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత , పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి బాధ్యత చేపట్టడం ఆయన అభిమానులకు గర్వ కారణం. అయితే పవన్ కళ్యాణ్ కేవలం ఆ పదవి ని అలంకరణ కోసం వాడుకోకుండా, తానూ బాధ్యత చేపట్టిన శాఖలకు నూటికి నూరు శాతం న్యాయం చేస్తున్నాడు. వైసీపీ పార్టీ ప్రభుత్వ హయాం లో 24 వ స్థానం లో ఉన్న ఈ శాఖ, ఇప్పుడు మొదటి స్థానానికి చేరుకుందంటే పవన్ కళ్యాణ్ పని తీరు ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. గ్రామా సభలు ఏర్పాటు చేసి, గ్రామాల్లోని ప్రజలు చేత వాళ్లకు అవసరమయ్యే పనులన్నీ కలెక్టర్ల దృష్టికి చేర్చి, పల్లె పండుగ పేరుతో రెండు విడతల్లో పవన్ కళ్యాణ్ ఈ స్థాయి ఫలితాలను అందుకున్నాడు.అభిమానులు ఎంతసేపు సినిమా ఫ్యాన్ వార్స్ లో దూరి రికార్డ్స్ కోసం కొట్లాడుకోవడం కాకుండా, ఇలాంటి విషయాలను జనాల్లోకి తీసుకెళ్తే నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఇమేజ్ ఎక్కడికో వెళ్తుంది అంటూ సోషల్ మీడియా లో రాజకీయ విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యం లో ప్రతీ ఏడాది దీనదయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సేతత్ వికాస్ జాతీయ సంస్థ గ్రామీణాభివృద్ధి, నీటి సంరక్షణ , పారిశుద్యం విభాగాల్లో పురస్కారాలను అందిస్తూ ఉంటుంది. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే పంచాయితీ రాజ్ శాఖ లో అవార్డులు అందుకుంది. ఇప్పుడు వరుసగా రెండవసారి కూడా అవార్డులను అందుకోవడం విశేషం. ఈ సంవత్సరం అయితే పంచాయితీ రాజ్ శాఖ ఏకంగా 5 విభాగాల్లో అత్యుత్తమ ర్యాంక్ అందుకుంది. గుడ్ గవర్నెన్స్ విభాగం లో శృంగవరం పంచాయత్ మొదటి స్థానం లో నిలబడింది.అదే విధంగా వుమెన్ ఫ్రెండ్లీ పంచాయత్ గా బొక్కాసం పాలెం అనే గ్రామం కూడా మొదటి స్థానం లో నిల్చింది. పేదరికం లేని గ్రామంగా, అత్యంత ప్రమాణాలతో జీవనం సాగుతున్న గ్రామం గా చెమ్ములపల్లి పంచాయత్ 2 వ స్థానం లో కొనసాగుతుండగా, సెల్ఫ్ సఫీషియంట్(న్ఫ్రా స్ట్రక్చర్ విభాగం లో గుండుమల పంచాయత్ 3వ ర్యాంక్ లో కొనసాగుతుంది. ఇక ఉత్తమ మండలం విభాగం లో అయితే కుప్పం దేశం లోనే 3 వ ర్యాంక్ సాధించింది. ఇలా పవన్ కళ్యాణ్ ఆద్వర్యం లో పంచాయితీ రాజ్ శాఖ ఎప్పుడూ చూడనంత అభివృద్ధిని చూస్తూ దేశంలోనే మన ఆంధ్ర ప్రదేశ్ ని ఆదర్శవంతమైన రాష్ట్రము గా తీర్చి దిద్దాడు పవన్ కళ్యాణ్.

## సింగరేణి సాధించిన వార్షిక లాభాలను ప్రకటించాలి

### లాభాల వాటా కింద కార్మికులకు 40 శాతం చెల్లించాలి : ఐఎఫ్టీయూ



**పెద్దపల్లి/ గోదావరిఖని, ఆగస్టు-17, ప్రజాబలం ప్రతినిధి :** ఆర్ జీ 1 డివిజన్ జిఎల్బికేఎస్ ముఖ్యులతో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐఎఫ్టీయు రామగుండం రీజియన్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ, ఆర్జీ1 డివిజన్ కార్యదర్శి చింతల శేఖర్ లు మాట్లాడుతూ సింగరేణి సంస్థ 2025, 26 సంవత్సరంలో సాధించిన బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత సింగరేణి యాజమాన్యం ఇప్పటివరకు ప్రకటించలేదని ఆడిట్ కూడా చేయలేదని అసలు ఇప్పటివరకు ఎందుకు కంపెనీ లాభాలను ప్రకటించలేకపోతుందో కార్మికులకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులంతా లాభాలవాట కోసం ఎదురు చూస్తుంటే దీనిపైన ఇప్పటివరకు సింగరేణి యాజమాన్యం గాని గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు గాని మాట్లాడకపోవడం శోచనీయం అని అన్నారు. ఈ వార్షిక సంవత్సరం సాధించిన లాభాలను కంపెనీ ప్రకటించి కార్మికుల వాటా కింద 40 శాతం లాభాల్ని కార్మికులకు ఇవ్వాలని వారు సింగరేణి యాజమాన్యానికి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్ జీ 1 డివిజన్ అధ్యక్షులు ఎస్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జీ ఎల్ బి కే ఎస్. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్, డివిజన్ నాయకులు పెరుక మొండయ్య, సోగాల రాజేశ్వరరావు, సతీష్, ఐ రాజేశం,ఎం దుర్గయ్య,ఎం కొమరయ్య, యు ప్రభాకర్, ఆసిఫ్, ప్రేమ్ కుమార్, అప్జల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కల్లబొల్లి మాటలు మానుకో కేటీఆర్..

**కల్యాణలక్ష్మి, అమలుపై అసత్య ఆరోపణలు సరికాదు**

**మీరు చట్టం చేయనందువల్లే నేడు న్యాయపరమైన సమస్యలు**

**యథావిధిగా పథకాలు అమలవుతాయి**

**బీఆర్ఎస్ దుష్ప్రచారంపై ఇందిరాశోభన్ తీవ్ర ధ్వజం**

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్నదుష్ప్రచారాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్ తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా 'కల్యాణ లక్ష్మి', 'షాదీ ముబారక్' పథకాల అమలుపై చేస్తున్న నిరాధారమైన ఆరోపణలు.. ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా పనిచేస్తుంటే, తమ ఉనికిని కాపాడుకునేందుకు, ప్రజల దృష్టిని మళ్లించేందుకు కేటీఆర్ కల్లబొల్లి మాటలు చెబుతూ, కుట్రపూరితమైన తప్పుడు ప్రచారాలకు తెరతీస్తున్నారని ఆమె దుయ్యబట్టారు.

గత తొమ్మిదిన్నరేళ్ల పాటు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్ నాయకులకు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు ఏమాత్రం లేదని ఇందిరాశోభన్ స్పష్టం చేశారు. కల్యాణ లక్ష్మి పథకం మీద నేడు అంత ప్రేమ ఒలకబోస్తున్న కేటీఆర్.. మీ తొమ్మిదిన్నరేళ్ల సుదీర్ఘ పాలనలో ఈ పథకానికి సంబంధించి కేవలం ఒక జీవో మాత్రమే తెచ్చారే తప్ప.. అసెంబ్లీలో చట్టం ఎందుకు చేయలేకపోయారో సమాధానం చెప్పే దమ్ము మీకు ఉందా అని ఆమె సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చట్టబద్ధతతో తీసుకొచ్చిన అభయ హస్తం, బంగారుతల్లి పథకాలను ఎందుకు రద్దు చేశారో సమాధానం చెప్పాలన్నారు. మీరు ఆనాడు కల్యాణలక్ష్మి పథకానికి చట్టబద్ధత కల్పించకపోవడం వల్లే నేడు హైకోర్టులో న్యాయపరమైన సమస్యలు తలెత్తితే.. అసలు ఆ పథకాలనే నిలిపివేస్తున్నారంటూ అబద్ధపు ప్రచారం చేయడమే కాకుండా, ధర్నాల పేరుతో రాజకీయ పబ్బం గడుపుకోవడం నిజంగా సిగ్గుచేటన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల కోసం నిరుపేద ఆడబిడ్డల తల్లిదండ్రులు పడిన కష్టాలు, కార్చిన కన్నీళ్లు తెలంగాణ సమాజం ఇంకా మర్చిపోలేదని ఇందిరాశోభన్ గుర్తుచేశారు. దొరల పాలనలో ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం ఇచ్చే చెక్కులు మంజూరు కావాలంటే స్థానిక ఎమ్మెల్యేల చుట్టూ, ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగిన పేదల వ్యథలు మీకు గుర్తులేవా కేటీఆర్ అని ఆమె ప్రశ్నించారు. అనేక సందర్భాల్లో లబ్ధిదారులకు పిల్లలు అయ్యాక కూడా చెక్కులు అందలేదని, ఖజానాలో నిధులు లేక చెల్లని చెక్కులు ఇచ్చిన దౌర్భాగ్య పరిస్థితి కూడా కేసీఆర్ పాలనలోనే జరిగిందన్న వాస్తవాన్ని తెలంగాణ ప్రజానీకం ఇంకా మరచిపోలేదని ఆమె విమర్శించారు. నేడు సీఎం రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎటువంటి అవినీతి, దళారీ వ్యవస్థ లేకుండా, ఎవరి వద్దా చేయి చాచాల్సిన అవసరం లేకుండా లబ్ధిదారులకు సకాలంలో సాయం అందేలా పకడ్బందీగా వ్యవహరిస్తోందని ఇందిరాశోభన్ తెలిపారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇచ్చిన హామీలను అమలు



చేసేందుకు ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగుతాయన్నారు. అటు..కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా అబద్ధాలతో కూడిన వ్యంగ్యాస్త్రాలు విసురుతూ దుష్ప్రచారం చేయడం తక్షణం మానుకోవాలని ఇందిరాశోభన్ హితవు పలికారు. బీఆర్ఎస్ పాలనాపరమైన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఈ విధంగా బురదజల్లుతున్నారని, ఇలాంటి కుట్రలను, కపట నాటకాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో కేటీఆర్ కు, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలే మరోసారి తగిన బుద్ధి చెబుతారని ఇందిరాశోభన్ హెచ్చరించారు.

## యూపీలో షాకింగ్ రిజల్ట్స్..

లక్నో, ఆగస్టు 17, (న్యూస్ పల్స్) ఉత్తర్ ప్రదేశ్ లో వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికలు కేంద్రంలో బీజేపీకి చావో రేవో అన్నట్లు మారాయి. కాక్రోచ్ ఉద్యమం తర్వాత దేశంలో మారిన పరిస్థితుల్లో ఓటర్లు తమవైపే ఉన్నారని చెప్పుకునేందుకు ఈ ఎన్నికలు కీలకంగా మారాయి. ఇందులో గెలిస్తేనే 2029లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ గెలిచే అవకాశాలు ఉంటాయి. అలా జరగకపోతే మాత్రం బీజేపీ పతనం ప్రారంభమైనట్లే భావించవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో యూపీ ఓటరు నాడిపై పోల్ ట్రాకర్ నిర్వహించిన ఒపీనియన్ పోల్ లో సంచలన ఫలితాలు వెలువడ్డాయి. యూపీలో ప్రాంతాల వారీగా పోల్ ట్రాకర్ నిర్వహించిన ఒపీనియన్ పోల్ ఫలితాలను ఇవాళ సాయంత్రం దశల వారీగా ఎక్స్ లో ట్వీట్లు చేస్తోంది. ఇందులో ముందుగా పూర్వాంచల్ ప్రాంతంలోని 133 సీట్లలో నిర్వహించిన సర్వేలో ఇండియా కూటమికి 73 సీట్లు, ఎన్డీయేకుకు 56 సీట్లు దక్కుతాయని తేలింది. బీఎస్పీకి 3 సీట్లు, ఇతరులకు ఒక సీటు దక్కనున్నాయి. అలాగే అవథ్ ప్రాంతంలోని 82 సీట్లలో నిర్వహించిన సర్వేలో ఇండియా కూటమికి 45 సీట్లు, ఎన్డీయే కూటమికి 35 సీట్లు దక్కుతున్నట్లు తేలింది. బీఎస్పీ 2 సీట్లు సాధించే అవకాశం ఉంది. ఈ రెండు ప్రాంతాల్లోనూ ఇండియా కూటమికి 44-49 శాతం ఓట్లు, ఎన్డీయేకు 39-45 శాతం ఓట్లు లభిస్తున్నాయి పశ్చిమ యూపీ ప్రాంతంలోని 79 సీట్లలో నిర్వహించిన ఒపీనియన్ పోల్ లో ఇండియా కూటమికి 48 సీట్లు, ఎన్డీయేకు 34 సీట్లు, బీఎస్పీకి రెండు సీట్లు రాబోతున్నట్లు తేలింది. ఇక్కడ కూడా రెండు కూటముల ఓట్ల శాతాల్లో మిగతాప్రాంతాలతో పోలిస్తే ఎలాంటి మార్పు లేదు. బ్రజ్ ప్రాంతంలో ఉన్న 56 సీట్లలో ఇండియా కూటమికి 31 సీట్లు, ఎన్డీయే కూటమికి 24 సీట్లు రాబోతున్నట్లు తేలింది. బీఎస్పీకి ఇక్కడ ఒక సీటు రానుంది. అలాగే బుందేల్ ఖండ్ ప్రాంతంలో ఉన్న 53 సీట్లలో ఇండియా కూటమికి 28 సీట్లు, ఎన్డీయే కూటమికి 22 సీట్లు, బీఎస్పీకి ఒక సీటు వస్తుందని సర్వే తేల్చింది. ఈ లెక్కన ఇండియా కూటమికి 225 సీట్లు రాబోతున్నట్లు అంచనా వేసింది. ఎన్డీయే కూటమికి కేవలం 171 సీట్లు రాబోతున్నట్లు సర్వే తేల్చింది. బీఎస్పీకి 9 సీట్లు వస్తున్నట్లు తేలింది. యూపీ అసెంబ్లీలో 403 సీట్లలో అధికారానికి కావాల్సిన మ్యాజిక్ మార్క్ 202 సీట్లు. కాబట్టి ఇండియా కూటమి గెలుస్తుందని సర్వే అంచనా వేసింది.

## కస్తూర్బా పాఠశాలలో ఫుడ్ పాయిజన్: 18 మంది విద్యార్థులకు అస్వస్థత.

సిద్దిపేట జిల్లా మద్దూరులోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రాత్రి భోజనం వికటించి 18 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, కడుపునొప్పితో ఇబ్బంది పడుతున్న విద్యార్థినులను పాఠశాల సిబ్బంది చికిత్స నిమిత్తం హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.

# ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కు మద్దతుగా సంగారెడ్డిలో నిరసన ర్యాలీ...

**కాంగ్రెస్ ఎస్సీ సెల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గంగేరి శ్రీహరి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**

**పాల్గొన్న ఏఐసీ సి అబ్జర్వర్ దీపక్ రాథోర్,జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి, నేరెళ్ల శారద,రియాజ్, దుద్దిళ్ల శ్రీనివాస్**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగించిన వేదికను మరుసటి రోజు 'శుద్ధీకరణ' పేరుతో గంగాజలంతో శుభ్రం చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. కుల, మత విద్వేషాలతో దేశాన్ని విభజించే ప్రయత్నాలను తిప్పికొడతామని నాయకులు స్పష్టం చేశారు,సంగారెడ్డిలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గంగేరి శ్రీహరి ఆధ్వర్యంలో బీజేపీ నాయకుల చర్యలకు నిరసనగా చేపట్టిన ధర్నా కార్యక్రమం లో ఏఐసీసీ అబ్జర్వర్ దీపక్ రాథోర్ తో సహా డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,నేరెళ్ల శారద, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రియాజ్,దుద్దిళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు,ఐబీ నుండి మొదలుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు,అనంతరం క్యాంప్ ఆఫీస్ పక్కన ఉన్న పూలే,జగజ్జీవన్ రామ్ విగ్రహాల పూల మాలలు వేసి నివాళులు అర్పించారు,దేశ ఐక్యత, సమగ్రత, సౌహార్దం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు పోరాడతారని పేర్కొన్నారు,ఈ సందర్భంగా ఏఐసిసి అబ్జర్వర్ దీపక్ రాథోర్ మాట్లాడుతూ చంద్ర మండలం కు ప్రయాణిస్తున్న ఈ కాలం లో కూడా బీజేపీ నేతలు దళితుల పట్ల వివక్ష ను



చూపిస్తున్నారని ధ్వజమెత్తారు. మల్లిఖార్జున ఖర్గే దళితుడు కావడం వల్లే శుద్దీకరణ చేశారని, కులం మతం పేరుతో బీజేపీ నాయకులు దేశాన్ని విభజిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇటీవల ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు విద్యార్థులు, యువత, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకునేందుకు, పరిష్కారాల కోసం కృషి చేస్తున్నార న్నారు .సమాజంలో ఐక్యత, పరస్పర సౌహార్దం, సామరస్యం కొనసాగాలని ఆయన నిరంతరం కృషి చేస్తున్నారన్నారు .

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందికాంగ్రెస్ 'సంఘటన్ సృజన్' కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని ఏఐసీసీ పరిశీలకుడు దీపక్ రాఠోర్ తెలిపారు. మరో 5--7 రోజుల పాటు జిల్లాలో పర్యటించి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు సేకరించి ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పారు.

## తీరుమారని యూజీసీ నెట్ ఎగ్జామ్ రద్దు

న్యూఢిల్లీ, ఆగస్టు 17, (న్యూస్ పల్స్) యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ జూన్ 2026 పరీక్షలకు సంబంధించి ఏకంగా మూడు సబ్జెక్టులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ రద్దు చేసింది. ఇంగ్లిష్, కామర్స్, సోషియాలజీ సబ్జెక్టులకు సంబంధించిన పరీక్షలను తిరిగి నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మూడు పేపర్లలో పలు తప్పులు, లోపాలు ఉన్నాయంటూ అభ్యర్థుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. జూన్ 2026 పరీక్షలను జూన్ 22 నుంచి 30 వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. అనంతరం జూలై 5, 2026న రీ-టెస్ట్ నిర్వహించింది. మొత్తం 87 సబ్జెక్టులకు ఈ పరీక్షలు జరిగాయి. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ , అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు అర్హత, పీహెచ్‌డీ ప్రవేశాల కోసం ఈ పరీక్షను నిర్వహిస్తారు. అయితే ఇందులో ఇంగ్లిష్, కామర్స్, సోషియాలజీ పేపర్లలో అనేక తప్పులు ఉన్నాయని పలు అభ్యర్థుల నుంచి ఫిర్యాదులు అందాయి. దీంతో ఈ లోపాలను పరిశీలించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ సమగ్రంగా పరిశీలించిన అనంతరం మూడు పేపర్లలో పలు రకాల తప్పులు ఉన్నట్లు గుర్తించింది.కమిటీ నివేదిక ప్రకారం.. ప్రశ్నపత్రాల్లో ప్రముఖ పండితుల పేర్లలో స్పెల్లింగ్ తప్పులు, పుస్తకాల పేర్లలో లోపాలు, ప్రశ్నల పదబంధాల్లో తప్పులు, వ్యాకరణ దోషాలు, లింగం-వచన అన్వయంలో పొరపాట్లు, విరామ చిహ్నాల తప్పులు ఉన్నాయి. అంతేకాకుండా ఇప్పటికే ప్రాచుర్యంలో ఉన్న భావాలకు ప్రామాణికం కాని పదాలను ఉపయోగించడం, గతంలో అడిగిన ప్రశ్నల్లో గణనీయమైన సంఖ్యలో ప్రశ్నలను మళ్లీ ఇవ్వడం వంటి లోపాలు కూడా ఉన్నట్లు కమిటీ గుర్తించింది. అభ్యర్థులందరికీ న్యాయమైన, లోపాలు లేని పరీక్షను నిర్వహించడం అవసరమని భావించిన కమిటీ.. ఇంగ్లిష్, కామర్స్, సోషియాలజీ మూడు పేపర్లను తిరిగి నిర్వహించాలని సిఫార్సు చేసింది. కమిటీ నివేదిక ఆధారంగా రీ-కండక్ట్‌కు నిర్ణయం తీసుకుంది.

ఇంగ్లిష్ పరీక్ష తేదీ: సెప్టెంబర్ 9, 2026 ? షిఫ్ట్ 1, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు

కామర్స్ పరీక్ష తేదీ: సెప్టెంబర్ 9, 2026 ? షిఫ్ట్ 2, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు

సోషియాలజీ పరీక్ష తేదీ: సెప్టెంబర్ 10, 2026 ? షిఫ్ట్ 1, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు

ఈ మూడు సబ్జెక్టులకు చెందిన అభ్యర్థుల నుంచి రీ-కండక్ట్ పరీక్ష కోసం ఎలాంటి అదనపు పరీక్ష ఫీజు వసూలు చేయబోమని స్పష్టం చేసింది. పరీక్ష నగరం, పరీక్ష కేంద్రం, అడ్మిట్ కార్డుకు సంబంధించిన వివరాలను తదుపరి దశలో అధికారిక వెబ్‌సైట్ ద్వారా వెల్లడిస్తామని తెలిపింది. మరోవైపు సబ్జెక్టులకు సంబంధించిన ప్రొవిజనల్ ఆన్సర్ కీలను విడుదల చేసింది. ఈ 84 సబ్జెక్టులకు సంబంధించిన ఫలితాలను నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే ప్రకటిస్తామని తెలిపింది. అలాగే ఇంగ్లిష్, కామర్స్, సోషియాలజీ సబ్జెక్టులకు రీ-కండక్ట్ పరీక్ష నిర్వహిస్తున్న కారణంగా మిగిలిన 84 సబ్జెక్టులకు సంబంధించిన సీట్ల కేటాయింపు, ఈ-సర్టిఫికెట్ల జారీ ఆలస్యం కాదని స్పష్టం చేసింది. అభ్యర్థులు రీ-కండక్ట్ పరీక్షకు సంబంధించిన తాజా సమాచారం, పరీక్ష కేంద్రం, సిటీ ఇంటిమేషన్ స్లిప్, అడ్మిట్ కార్డు వంటి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించింది.

### యువతిని హతమార్చిన యువకుడు

హైదరాబాద్ బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక దారుణమైన హత్య ఘటన చోటుచేసుకుంది. లభించిన సమాచారం ప్రకారం, 21 ఏళ్ల మొహమ్మద్ సలాం పై 21 ఏళ్ల రెహానా హత్య కేసు నమోదు చేసారు. . ఇద్దరూ ఒకే ఫంక్షన్ హాల్లో పనిచేస్తున్నారు. రెహానా, దాదాపు ఒక సంవత్సరం నుంచి సలాం తో ప్రేమ సంబంధంలో ఉండి, బక్రీద్ సమీపం నుంచి బిస్మిల్లా కాలనీలో సలాంతో కలిసి నివసిస్తున్నట్లు బంధువులు చెబుతున్నారు. పోలీసుల సమచారం ప్రకారం, ఆదివారం అర్ధరాత్రి ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత రెహానాను హతమార్చి బ్యాగులో పెట్టి పారిపోవడానికి ప్రయత్నించాడు. హత్య అనంతరం మృతదేహాన్ని ఒక గోనె సంచిలో పెట్టి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. అదే సమయంలో బాలాపూర్ పోలీసులు మొహమ్మద్ సలాంను పట్టుకున్నారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

## హెచ్ఓడీ ఉద్యోగులకు 12.5% కోటా అమలు చేయాలి -- TNGOం యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానం




హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిహైదరాబాద్, 17-08-2026: తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల సంఘం (TNGOsμ Union) కేంద్ర కార్యవర్గ సమావేశం ఈరోజు హైదరాబాద్‌లో నిర్వహించబడింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఎం. జగదీశ్వర్ అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. హుస్సైనీ (ముజీబ్) ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఉద్యోగుల సమస్యలు, పెండింగ్ డిమాండ్లపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా తెలంగాణ సచివాలయంలో హెచ్ఓడీ శాఖలలో పనిచేస్తున్న అర్హులైన ఉద్యోగులకు 12.5% కోటాను అమలు చేయాలని కేంద్ర కార్యవర్గం ప్రధాన డిమాండ్‌గా చర్చించి తీర్మానించింది.



ప్రత్యేకంగా 2025-26 ప్యానల్ సంవత్సరానికి సంబంధించి ASO, SO క్యాడర్లలో 12.5% కోటా కింద అర్హులైన హెచ్ఓడీ ఉద్యోగులకు అవకాశాలు కల్పించాలని, ASO నియామకాలను తక్షణమే అమలు చేయాలని, SO క్యాడర్‌కు సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరింది. అలాగే ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ బిల్లులు, డీఏ బకాయిలు, PRC తదితర ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర కార్యవర్గం డిమాండ్ చేసింది. హెచ్ఓడీ ఉద్యోగులకు 12.5% కోటా అమలు విషయంలో TNGOsμ ఖఅఆశీఅ ఇప్పటికే ప్రభుత్వానికి పలు దఫాలుగా విజ్ఞప్తులు, వినతిపత్రాలు సమర్పించిందని, ఈ డిమాండ్‌ను సాధించే వరకు సంఘం నిరంతరం కృషి చేస్తుందని నాయకులు తెలిపారు. 12.5% కోటా అమలుకు కేంద్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేయడం హెచ్ఓడీ ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధనలో మరో ముఖ్యమైన ముందడుగు అని TNGOsμ Union హైదరాబాద్ సిటీ బ్రాంచ్ అధ్యక్షులు శ్రీ కటుకూరి శ్రీకాంత్ తెలిపారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా



(వేములవాడ ) ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 17 పేద కుటుంబాలకు అండగా నిలిచే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి కుట్రలకు తావులేకుండా కొనసాగించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు, నియోజకవర్గ ఇన్‌చార్జి చెల్మెడ లక్ష్మీనరసింహరావు ఆదేశాలతో పట్టణ బీఆర్ఎస్ పార్టీ, మహిళా విభాగం ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. పట్టణంలోని తెలంగాణ చౌక్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు, సీనియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్ మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలిచే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందించాలని డిమాండ్ చేశారు. పేదలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను ప్రభుత్వం నిర్వీర్యం చేయకుండా వెంటనే తన వైఖరిని మార్చుకోవాలని నాయకులు అన్నారు. అనంతరం తహసీల్దార్‌ను కలిసి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించేలా ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ మహిళా కౌన్సిలర్లు ఏనుగు జ్యోతి, వెంగళ అనిత మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఈ పథకాలు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని తెలిపారు. లబ్ధిదారులందరికీ లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందేలా పథకాలను కొనసాగించాలని కోరారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ప్రజా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల ఉపాధికి పూర్తి రక్షణగా రాష్ట్ర ప్రభుత్వంమంత్రి పొన్నం

హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్లో తెలంగాణ కేకేసీ యూనియన్ ప్రతినిధులు మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. వారి సంక్షేమం కోసం త్వరలోనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తాం. ఆటో ఛార్జీల పెంపు కోసం ఆటో కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. 2012లో ఛార్జీలు పెరిగాయి. దాదాపు 14 సంవత్సరాలుగా ఛార్జీల పెంపు జరగలేదు. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు, వాహనాల ధరలు, నిర్వహణ ఖర్చులను దృష్టిలో పెట్టుకొని వారి ఇబ్బందులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది. అయితే ప్రయాణికులపై అదనపు భారం పడకుండా అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఛార్జీల పెంపుపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

ఆర్టీసీ ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేసి నడుపుతుందని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదు. ఆటో కార్మికుల ఉపాధిని దెబ్బతీసేలా ఆర్టీసీకి ఎలాంటి ఆలోచన లేదు. ఆర్టీసీ ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేయదు. లాస్ట్ మైల్ కనెక్టివిటీని బలోపేతం చేయడమే మా లక్ష్యం. ఆర్టీసీ, రైల్వే, మెట్రో వంటి ప్రజా రవాణా వ్యవస్థలను సమన్వయం చేసి ప్రయాణికులకు ఇంటి నుంచి గమ్యస్థానం వరకు సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థను అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ప్రస్తుతం వినియోగంలో ఉన్న పెట్రోల్, డీజిల్ ఆటోలను రెట్రోఫిట్మెంట్ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు ఒక్కో ఆటోకు రూ. 1.50 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించాలని కేబినెట్ నిర్ణయించింది. ఆటో కార్మికులకు మరింత మేలు చేసేలా త్వరలోనే శుభవార్త చెబుతాం. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. ఆటో కార్మికుల ఉపాధికి పూర్తి రక్షణగా మా ప్రభుత్వం ఉంటుందని భరోసా ఇచ్చారు.

## గ్రామంలో గడపగడపకు మాజీ ఎంపీపీ దొడ్డ పర్యటన.

**పరామర్శలతో గ్రామంలో విస్తృతంగా మాజీ ఎంపీపీ పర్యటన..**
**నాయకుడిగా కాదు, కార్యకర్త కుటుంబ సభ్యుడిగా నేనుంటా.**
**కార్యకర్త క్షేమమే నా క్షేమం.వారి సంక్షేమముకే నా తొలి ప్రాధాన్యం.**
**తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మనోభావం**

ఖమ్మం/తల్లాడ ప్రతినిధి ఆగస్టు 17 ప్రజాబలం: తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు తన అమెరికా పర్యటన ముగించు కొని స్వగ్రామం తిరిగి వచ్చిన మరుసటి రోజే అన్నారుగూడెం పరిసర గ్రామాలలో కార్యకర్తల ఇంటింటికి వెళ్లి పరామర్శలు కొనసాగించారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ న్నారు. తనను అభిమానించే నాయకులు కార్యకర్తలు ప్రజలతో కలిసి సంతోషాలను పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్య ఏదైనా సమిష్టిగా పరిష్కారం చేసుకుందామని వారికి భరోసా కల్పించారు. మనలో ఏ ఒక్కరికి సమస్య వచ్చిన,అది మన సమస్యగా భావించి సమిష్టిగా పరిష్కరించేందుకు కృషి చేయాలని,కుల, మత,జాతీ, ప్రాంతీయ భేదాలు లేకుండా





ఎవ్వరికీ సమస్య వచ్చిన అది మన కుటుంబ సమస్యగా భావించాలని తక్షణమే పరిష్కారాల వైపు దృష్టి సారించాలని ఆయన తన ముఖ్య అనుచరులకు దిశా నిర్దేశం చేశారు.

కాగా గ్రామంలో పలువురిని పరామర్శించారు. సుంకర కోటేశ్వరరావు,పుట్టా వెంకటేశ్వర్లు,షేక్ నాగు కుటుంబం, సుంకర రాజారావు కుటుంబం,పులి రామారావు ఇంకా మరి కొన్ని కుటుంబాలను రాత్రి పొద్దుపోయేంతవరకు కూడా పరామర్శిస్తూ వారికి వారి కుటుంబాలకు ధైర్యం కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, మారేళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, పేరసాని నరసింహారావు,దొడ్డ నరేష్,సుంకర రోశయ్య,మాగం వెంకటేశ్వర్లు,స్టాలిన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి ప్రజావాణి కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ




పెద్దపల్లి, ఆగస్టు-17, ప్రజాబలం ప్రతినిధి: బాధితుల నుంచి అందిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి, చట్టపరమైన నిబంధనల ప్రకారం సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అధికారులను ఆదేశించారు.

సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలు, ఫిర్యాదులను పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదులను స్వయంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలపై పారదర్శకంగా విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతగా పరిగణించి, నిర్ణీత సమయంలో పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, శాంతిభద్రతలను పరిరక్షించడంతో పాటు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ నిరంతరం కృషి చేస్తోందని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నూతన టీ కేఫ్ ను ప్రారంభించిన ఫాదర్ ఆనంద్, సర్పంచ్ శరత్ బాబు.



ఖమ్మం/తల్లాడ ఆగస్టు 17 ప్రజాబలం: తల్లాడలోని గవర్నమెంట్ స్కూల్ ఎదురుగా ఫిన్ కేర్ బ్యాంకు ప్రక్కన నూతనంగాప్రవీణ్ టీ కేఫ్ నీ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తల్లాడ లూర్థుమాత చర్చి ఫాదర్ ఆనంద్, మిట్టపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పొట్రు శరత్ బాబు పాల్గొని రుబ్బెన కట్ చేసి నూతన షాప్ ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన వ్యాపార అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్లాలని వ్యాపార అభివృద్ధికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేసి కేఫ్ యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలియజేసి ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో అమ్మటపూడి శ్రీనివాస్ (ఉప సర్పంచ్) జల్థి మహేష్ (సన్ డైరెక్ట్ డీలర్) కందుల వేంకటి,శివారెడ్డి జల్థి వేంకటేష్,జల్థి రమేష్ ,ఎండీ రఫీ, కొండ దర్గయ్య తల్లాడ లక్ష్మీ గణపతి రియల్ ఎస్టేట్ వారు, ఉబ్బన మంగపతి, మాగంటి మహేష్ టీ కేఫ్ నూతన వ్యాపారం అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు

# శిథిలావస్థలో బండి శోభనాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల

## రూ.2 కోట్లు మంజూరైనా రెండేళ్లుగా ప్రారంభం కాని భవన నిర్మాణ పనులు

**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి ఆగస్ట్ 17:** సత్తుపల్లి పట్టణంలోని బండి శోభనాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. 1970లో నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం పెచ్చులు ఊడిపోవడం, గోడలకు పగుళ్లు ఏర్పడటంతో ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి నెలకొంది.




ఒకప్పుడు అడ్మిషన్ కోసం పోటీ ఉండే ఈ కళాశాల.. ప్రస్తుతం భవనం దుస్థితి కారణంగా విద్యార్థులు లేక వెలవెలబోతోందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. కళాశాల ఆవరణలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.



కళాశాలకు శాశ్వత భవన నిర్మాణం కోసం రూ.2 కోట్లు మంజూరై రెండేళ్లు గడిచినా పనులు ప్రారంభం కాకపోవడంపై బీజేపీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. కనీస మరమ్మతుల కోసం మంజూరైన రూ.7 లక్షలు కూడా విడుదల కాలేదని ఆరోపించారు. విద్యార్థుల భద్రతను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

కళాశాల పరిస్థితిని పరిశీలించేందుకు సత్తుపల్లి బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాణోత్ విజయ్, ప్రధాన కార్యదర్శి మందా శివయాదవ్ ఆధ్వర్యంలో నాయకులు కళాశాలను సందర్శించారు. ఖమ్మం జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు భాస్కర్ల వీరంరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రామకృష్ణను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్న నాయకులు.. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా భాస్కర్ల వీరంరాజు మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారిన భవనంలో తరగతులు నిర్వహించడం సరికాదన్నారు. రూ.2 కోట్లు మంజూరైనప్పటికీ రెండేళ్లుగా నిర్మాణ పనులు ఎందుకు ప్రారంభించలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేసి శాశ్వత భవన నిర్మాణాన్ని ప్రారంభించాలని కోరారు.

కళాశాల సమస్యలను బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు విద్యార్థులకు హామీ ఇచ్చారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణమే భవన నిర్మాణ పనులు ప్రారంభించి కళాశాలకు పూర్వ వైభవం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో బీజేపీ పట్టణ నాయకులు, మాజీ మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్, డాక్టర్ పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## . ఎస్పీ మహేష్ బి.గితే



**రాజన్న సిరిసిల్లజిల్లా, ఆగస్టు 17 ,( ప్రజాబలం ప్రతినిధి )**ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించి న్యాయం చేయడమే లక్ష్యంగా ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. ఈ వారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల నుండి మొత్తం 21 ఫిర్యాదులను ఆయన స్వీకరించారు.

వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో సిబ్బంది మర్యాదగా వ్యవహరించి భరోసా కల్పించాలని, దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ పరిష్కార ప్రక్రియను ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని ఆయన పేర్కొన్నారు.



# నీళ్ల కోసం ఎస్సై కాళ్లు పట్టుకున్న రైతు.

ఖమ్మం  వైరా రిజర్వాయర్ నుంచి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఇరిగేషన్ ఆఫీస్ ముందు రైతులు నిరసన చేపట్టారు. రిజర్వాయర్‌లో 17 అడుగుల నీరు ఉన్నప్పటికీ ప్రభుత్వం నీటిని విడుదల చేయడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.  ఈ నిరసనను అడ్డుకోవడానికి వచ్చిన ఎస్సై కాళ్లపై ఒక రైతు పడి, పంటలను కాపాడేందుకు నీటిని విడుదల చేయించాలని వేడుకోవడం అక్కడ ఉన్నవారిని తీవ్రంగా చలించివేసింది.

## భోగాపురం ఎయిర్పోర్ట్.. తొలి ఫ్లైట్ వచ్చేసింది

విశాఖపట్నం భోగాపురం అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నుంచి విమాన సర్వీసులు ప్రారంభం అయ్యాయి. హైదరాబాద్ నుంచి వచ్చిన తొలి విమానం కాసేపటి క్రితం అక్కడ ల్యాండ్ అయింది. ఆ ఇండిగో 6ఈ 6408 ఫ్లైట్కు అధికారులు ఘనస్వాగతం పలికారు. ఉదయం 7.30 గంటలకు అదే విమానం భోగాపురం నుంచి హైదరాబాద్కు బయల్దేరనుంది. 8 గంటలకు బెంగళూరు, 8.20 గంటలకు కు ఢిల్లీ, 8.50గంటలకు  గోవాకు విమానాలు వెళ్లనున్నాయి

# ఎంపీ చొరవతో పేద మహిళకు ఇందిరమ్మ ఆసరా

## పూరి గుడిసెలో ఉంటున్న కృష్ణవేణి దీన స్థితి చూసి చలించిన ఎంపీ.

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 ప్రజాబలం:**ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం అశ్వరావుపేట నియోజకవర్గ పర్యటనలో భాగంగా చంద్రుగొండ మండలం వంకనంబరు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో పూరి గుడిసెలో నివసిస్తున్న పైథా కృష్ణవేణి దైన్యస్థితిని స్వయంగా చూసి చలించిపోయారు.



వెంటనే ఆమె ఇంటిలోకి వెళ్లి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు తెలుసుకున్నారు. అక్కడికక్కడే సంబంధిత అధికారులను రప్పించి, రెండో విడత ఇందిరమ్మ ఇంటి పట్టాను యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేయించారు. అనంతరం అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సమక్షంలో ఆ పేదింటి మహిళకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని అందజేశారు.



ఒక సామాన్యురాలి కష్టాలపై ఎంపీ తక్షణమే స్పందించి అండగా నిలవడం పట్ల..

స్థానికులు, పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తమ కష్టాన్ని గుర్తించి ఇల్లు ఇప్పించిన ఎంపీ రఘురాం రెడ్డికి, ఎమ్మెల్యే ఆదినారాయణకు లబ్ధిదారు కృష్ణవేణి కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థుల భోజనంలో నిర్లక్ష్యం..

**వార్డెన్‌కు ఎంపీ రఘురాం రెడ్డి హెచ్చరిక!**
**మధ్యాహ్నం వండిన చారునే**
**సాయంత్రం వడ్డిస్తున్నారు అని ఆగ్రహం**
**దమ్ముపేట బాలికల పాఠశాలలో అపరిశుభ్ర స్టాక్ రూమ్‌లు..**
**మెనూ ఉల్లంఘనపై సీరియస్**

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 ప్రజాబలం:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్ముపేట మండలంలోని గిరిజన బాలకల రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టల్ భవన సముదాయాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కూడా పాల్గొని విద్యార్థుల వసతి, భోజన వసతులను పరిశీలించారు.



ఈ సందర్భంగా వారు నేరుగా వంటశాల వద్దకు వెళ్లి, అప్పటికే వండి ఉన్న అన్నం, చిక్కుడుకాయ కూర, చారును స్వయంగా పరిశీలించారు. అయితే, మెనూ ప్రకారం సాయంత్రం వేళ సాంబారు, కోడిగుడ్లు అందించాల్సి ఉండగా.. మధ్యాహ్నం వండిన చారునే సాయంత్రం కూడా పిల్లలకు వడ్డిస్తుండడాన్ని వారు గుర్తించారు. దీనిపై ఎంపీ రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.



అనంతరం స్టాక్ రూమ్‌ను పరిశీలించగా.. కూరగాయలు, పండ్లు అపరిశుభ్ర వాతావరణంలో నిల్వ చేసి ఉండడం వారి దృష్టికి వచ్చింది.  బాధ్యురాలైన వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడవద్దని, పిల్లలను అత్యంత జాగ్రత్తగా చూసుకోవాలని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు పునరావృతమైతే సహించేది లేదని, అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

# వర్షాల కోసం గ్రామదేవతలకు పూజలు.




**తల్లాడ/ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 17 ప్రజాబలం:**వర్షాలు సకాలంలో కురిసి పంటలు పండాలని తల్లాడ పట్టణ రైతులు సోమవారం గ్రామదేవతలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేళ్ల తాళాలు, డప్పు వాయిద్యాల నడుమ రైతులు, వ్యాపారవేత్తలు, మహిళలు బిందెల ద్వారా అమ్మవార్లకు నీరు పోస్తూ వర్షాలు కురవాలని పూజలు చేశారు. తల్లాడ పట్టణంలో ఉన్న పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది వర్షాలు తక్కువగా ఉండటంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ దేవతలకు పట్టణ వాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు,  నంబూరీ మోహన్ రావు, రెడ్డెం వీర మోహన్ రెడ్డి, షేక్. ఈసూబ్, గుంటుపల్లి వెంకటయ్య, దగ్గుల శ్రీనివాసరెడ్డి, కొమ్మినేని రామయ్య, దగ్గుల రాజశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, భద్రారెడ్డి, గుండ్ల వెంకటేశ్వర్లు, మొక్కా బసవయ్య, మొక్క కృష్ణ అర్జున్, కేసర వెంకటేశ్వర రెడ్డి, రామారావు, లగడపాటి నెహ్రూ, వేమశెట్టి నాగన్న, చందర్రావు, మంగయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# జెన్ జడ్‌ఉద్యమాలు.. తాత్కాలిక ఆవేశాలు, దీర్ఘకాలిక కష్టాలు

బూర నరసయ్య గౌడ్
మాజీ ఎంపీ, ఉపాధ్యక్షుడు, బీజేపీ తెలంగాణ ,
PM విశ్వకర్మ యోజన
తెలంగాణ రాష్ట్ర కన్వీనర్



హైద్రాబాద్ ఆగస్ట్ 17;యువత నడిపిన వీధి ఆందోళనలు పదే పదే నాయకులను పదవి నుంచి తొలగించాయి లేదా ప్రభుత్వాలను నిర్దిష్ట విధానాలను విరమించుకునేలా చేశాయి. ఈ ఉద్యమాలు తరచుగా సునామీలా అకస్మాత్తుగా తీవ్ర ఉద్యమాలుగా పుడతాయి , డిజిటల్‌గా సమన్వయం చేయబడినవి, భావోద్వేగపూరితమైనవి. అయితే ప్రారంభ ఉధృతి తర్వాత పాలన వ్యవస్థ, ఆర్థిక నిర్మాణం, సంస్థాగత సామర్థ్యం వంటి లోతైన వ్యవస్థలు ఎక్కువగా అలాగే ఉండిపోతాయి. మిగిలేది అలజడి, కొన్ని సందర్భాల్లో ప్రాణనష్టం, రాజకీయ అనిశ్చితి, అసలు సమస్యలకు పాక్షిక లేదా తాత్కాలిక పరిష్కారాలు మాత్రమే. నాయకత్వం మారుతుంది. సమస్యలు కొనసాగుతాయి. ప్రధాన ఉద్యమాలను పరిశీలిద్దాం.

ఎ. అరబ్ వసంత ఉద్యమాలు

1. ట్యునీషియా --- జాస్మిన్ విప్లవం (2010--2011)

వీధి వ్యాపారి మొహమ్మద్ బౌజీజీ ఆత్మాహుతి చేసుకోవడంతో ప్రారంభమైన ఈ ఆందోళనలు యువ నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అవినీతి, పోలీసు వేధింపులు, నిరంకుశ పాలనపై కేంద్రీకృతమయ్యాయి. 2011 జనవరిలో అధ్యక్షుడు జైనెల్ అబిదీన్ బెన్ అలీ పారిపోయాడు. సుమారు 350 మంది మరణించారు. నేడు అధికారం మళ్లీ అధ్యక్షుడి చేతిలో కేంద్రీకృతమై మరింత నిరంకుశ వ్యవస్థగా మారింది.

2. ఈజిప్ట్ --- జనవరి 25 విప్లవం (2011)

కైరోలోని తహ్రీర్ స్క్వేర్‌ను కేంద్రంగా చేసుకుని విద్యార్థులు, వృత్తి నిపుణులు, కార్మికులు పోలీసు క్రూరత్వం, అవినీతి, నిరుద్యోగం, అత్యవసర చట్టాలు, రాజకీయ స్వేచ్ఛ లేకపోవడంపై ఐక్యమయ్యారు. సుమారు 900 మంది మరణించారు. హోస్నీ ముబారక్ తొలగించబడ్డాడు, కానీ సైనిక ఆధిపత్యం అబ్దెల్ ఫత్తాహ్ ఎల్-సీసీ నాయకత్వంలో తిరిగి వచ్చింది.

3. లిబియా --- లిబియన్ విప్లవం (2011)

ముయమ్మర్ గడాఫీపై శాంతియుత ఆందోళనలు త్వరగా సాయుధ తిరుగుబాటుగా, అంతర్జాతీయ మద్దతు ఉన్న అంతర్యుద్ధంగా మారాయి. గడాఫీని పట్టుకుని చంపారు. సుమారు 25,000 మంది మరణించారు. సంస్థలు కుప్పకూలాయి; వార్ లార్డ్స్ , ట్రైబల్ గ్రూప్స్ మధ్య అంతర్యుద్ధం కొనసాగుతోంది.

4. సిరియా --- సిరియన్ తిరుగుబాటు (2011 నుంచి)

దార్లో పాఠశాల పిల్లలను అరెస్టు చేసి హింసించినట్లు ఆరోపణలతో ప్రారంభమైన ఆందోళనలు రాష్ట్ర అణచివేతతో తీవ్రమయ్యాయి. అవినీతి, నిరంకుశ= పాలన, మతపరమైన విభేదాలు సంఘర్షణను మరింతగా పెంచాయి. 5,00,000 మందికి పైగా మరణించారు. దేశం ధ్వంసమై కొత్త జిహాదీ-సంబంధిత నాయకత్వం కింద ఉంది.

5. యెమెన్ --- యెమెని విప్లవం (2011)

మూడు దశాబ్దాలకు పైగా పాలించిన అధ్యక్షుడు అలీ అబ్దుల్లా సాలెహ్ తొలగింపును యువత, పౌర సమాజ సంస్థలు డిమాండ్ చేశాయి. పేదరికం, నిరుద్యోగం, అవినీతి, గిరిజన-రాజకీయ పోషక వ్యవస్థ, నిరంకుశత్వం కారణాలు. సాలెహ్ అధికారాన్ని ఉపాధ్యక్షుడు అబ్దుర్రబ్బు మన్సూర్ హాదీకి బదిలీ చేశాడు. వేలాది మంది మరణించారు; దేశం శాశ్వత అంతర్యుద్ధంలో విభజితమై ఉంది.

6. బహ్రెయిన్ --- పెర్ల్ రౌండ్ఎబౌట్ తిరుగుబాటు (2011)

రాజ్యాంగ పాలన, ప్రాతినిధ్య ప్రభుత్వం, వివక్ష ముగింపు కోసం ఆందోళనకారులు పోరాడారు. 100 మందికి పైగా మరణించారు. రాజరికం మరింత బలపడింది. అరెస్టులు, హింస ఆరోపణలు, ఉద్యోగాల నుంచి తొలగింపులు, ప్రతిపక్ష సంస్థల రద్దు జరిగాయి.

7. మొరాకో --- ఫిబ్రవరి 20 ఉద్యమం (2011)

పూర్తి విప్లవం కాకుండా సంస్కరణల కోసం ఉద్యమం. కొద్దిమంది మరణించారు. రాజరికం కొనసాగింది; ప్రధాన సమస్యలు మిగిలిపోయాయి, ఉద్యమం క్షీణించింది.

8. జోర్డాన్ --- సంస్కరణల ఆందోళనలు (2011--2012)

రాజరికం రద్దు కాకుండా ఆర్థిక, రాజ్యాంగ సంస్కరణలు డిమాండ్ చేశారు. పరిమిత సంస్కరణలు అమలయ్యాయి, కానీ మూల సమస్యలు కొనసాగాయి

బి. డిజిటల్, జెన్ జడ్ యుగ ఉద్యమాలు

హాంకాంగ్ --- విచారణ చట్ట వ్యతిరేక ఉద్యమం (2019--2020)

విచారణ బిల్లుతో ప్రారంభమై ప్రజాస్వామ్యం, పోలీసింగ్ సంస్కరణ, స్వయంప్రతిపత్తి కోసం విస్తృత ఉద్యమంగా మారింది. ఫలితం: విస్తృత అరెస్టులు, విచారణలు, కార్యకర్తల దేశాంతరం, పౌర స్వేచ్ఛల సంకోచం.

10. థాయ్‌లాండ్ --- యువ ప్రజాస్వామ్య ఉద్యమం (2020--2021)

విద్యార్థులు ప్రభుత్వాన్ని సవాలు చేసి కొత్త రాజ్యాంగం, రాజరిక సంస్కరణ గురించి బహిరంగంగా మాట్లాడారు---గతంలో నిషిద్ధం. జాతీయ చర్చ విస్తృతమైంది, కానీ ప్రభుత్వం, రాజరికం అలాగే ఉన్నాయి. లెస్-మజెస్టే చట్టం కింద విస్తృత విచారణలు జరిగాయి.

11. శ్రీలంక --- అరగలయ (2022)

ఆర్థిక కుప్పకూలుడు యువత, వృత్తి నిపుణులు, మధ్యతరగతిని రాజపక్ష పాలనకు వ్యతిరేకంగా ఐక్యం చేసింది. విదేశీ మారక ద్రవ్య సంక్షోభం, ద్రవ్యోల్బణం, ఇంధనం-మందుల కొరత, రుణం, అవినీతి కేంద్ర కారణాలు. అధ్యక్షుడు గోతబయ రాజపక్ష పారిపోయి రాజీనామా చేశాడు; మహింద రాజపక్ష కూడా రాజీనామా చేశాడు. కొత్త నాయకత్వం వచ్చింది, కానీ ప్రధాన ఆర్థిక, పాలనా సమస్యలు కొనసాగుతున్నాయి.

12. ఇరాన్ --- విమెన్, లైఫ్, ఫ్రీడమ్ (2022--2023)

నైతిక పోలీసుల కస్టడీలో మహ్సా అమినీ మరణం తప్పనిసరి హిజాబ్, రాజకీయ వ్యవస్థపై దేశవ్యాప్త యువత, మహిళల సవాలును ప్రేరేపించింది. సుమారు 550 మంది ఆందోళనకారులు మరణించారు. పాలన కొనసాగింది, నియంత్రణ మరింత బిగించింది.

13. ఫ్రాన్స్ --- పెన్షన్ సంస్కరణ ఆందోళనలు (2023)

విద్యార్థులు, యువ కార్మికులు యూనియన్లతో కలిసి రిటైర్మెంట్ వయస్సు పెంచే ప్రణాళికకు వ్యతిరేకంగా ఆందోళన చేశారు. కొన్ని నగరాల్లో అల్లర్లు, అగ్నిప్రమాదాలు, గాయాలు, పోలీసులతో ఘర్షణలు జరిగాయి. విధానం అమలయింది; ప్రభుత్వం కొనసాగింది.

14. బంగ్లాదేశ్ --- విద్యార్థి-ప్రజా తిరుగుబాటు (2024)

ప్రభుత్వ ఉద్యోగ కోటాలపై ప్రచారం మరణకరమైన అణచివేత తర్వాత షేక్ హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమంగా మారింది. సుమారు 1,400 మంది మరణించారు. హసీనా రాజీనామా చేసి దేశం విడిచి వెళ్లింది. పరిపాలనా అనిశ్చితి, ఆర్థిక అలజడి, రాజకీయ విచ్ఛిన్నం తర్వాత కొనసాగాయి.

15. నేపాల్ --- జెన్ జడ్ అవినీతి వ్యతిరేక ఆందోళనలు (2025)

ప్రధాన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల నిషేధంతో ప్రారంభమై అవినీతి, నెపోటిజం, రాజకీయ ప్రత్యేక హక్కులపై తిరుగుబాటుగా మారింది. సుమారు 77 మంది మరణించారు. ప్రధానమంత్రి కె.పి. శర్మ ఓలి రాజీనామా చేశాడు; నిషేధం ఎత్తివేయబడింది, కొత్త ప్రధానమంత్రి ప్రమాణ స్వీకారం చేశాడు. అవినీతి, నెపోటిజం, నిరుద్యోగం పరిష్కారం కాలేదు.

16. భారత్ --- పరీక్షలు, నియామకాలు, ఉపాధి ఆందోళనలు

భారత్‌లో ఒకే దేశవ్యాప్త "జెన్ జడ్ విప్లవం" కాకుండా అనేక యువ ఉద్యమాలు జరిగాయి---పరీక్ష అక్రమాలు, అగ్నిపథ్, ప్రభుత్వ రంగ ఉపాధి సమస్యలపై. ఇటీవలి దృష్టి చీజుజు పేపర్ లీక్, సంబంధిత నియామక సమస్యలపై ఉంది.

విశ్లేషణాత్మక నమూనా

నిర్దిష్ట విధాన సమస్యలు---పన్నులు, కోటాలు, బిల్లులు లేదా పరీక్ష సమగ్రత---కొన్నిసార్లు ఫలితాలు ఇస్తాయి. లోతైన నిర్మాణాత్మక సమస్యలు చాలా అరుదుగా పరిష్కారమవుతాయి. నాయకత్వ మార్పు మాత్రమే శాశ్వత వ్యవస్థాగత పరిష్కారాలను ఇవ్వలేదు. అనిశ్చితి, ఆర్థిక మందగమనం లేదా పాత లోపాలు కొత్త ముఖాల కింద తిరిగి కనిపిస్తాయి.

భారతీయ "కాక్రోచ్" రూపం

పరీక్ష సమగ్రతపై ఇటీవలి భారతీయ సమీకరణ గ్లోబల్ తరంగంతో ఉపరితల సారూప్యతలను పంచుకుంటుంది---డిజిటల్ వేగం, తరం భాష. అయితే "కాక్రోచ్" బ్రాండింగ్ కింద ఇది నిజమైన విద్యార్థి ఆందోళనలపై బీజేపీ, ఆర్ఎస్ఎస్, ప్రధానమంత్రి మోదీ, భారత సైన్యం, నాగరిక గౌరవ వ్యక్తీకరణలపై నిరంతర శత్రుత్వాన్ని పొరలు పొరలుగా పేర్చింది.

రామాయణంలో మారీచుడు శత్రు ఉద్దేశాన్ని దాచుకోవడానికి బంగారు జింక రూపం ధరించినట్లు, ఈ ఉద్యమం యువ ముసుగు వాడుతోంది. సనాతని, హిందూ చిహ్నాలపై నిరంతర లక్ష్యం, ఆత్మవిశ్వాసం ఉన్న భారత్కు వ్యతిరేకమైన నెట్వర్కుల విస్తృత ప్రచారం, గత కాంగ్రెస్ ఆధిపత్య దశాబ్దాల్లో స్వేచ్ఛగా నడిచిన శక్తుల కొనసాగింపు - ఇవన్నీ ఇది కేవలం పరీక్షల గురించి కాదని సూచిస్తాయి. ప్రజాస్వామ్య ఎన్నికల పోటీలో సాధించలేనిదాన్ని ఇప్పుడు వీధి ఒత్తిడి, నారేటివ్ యుద్ధం ద్వారా సాధించాలని చూస్తున్నారు.

భారత్ రికార్డు, అవసరమైన ప్రతిస్పందన.

ప్రస్తుత ప్రభుత్వం కింద భారత్ కొలవదగిన సంక్షేమ పంపిణీ, మౌలిక సదుపాయాలు, డిజిటల్ పబ్లిక్ గూడ్స్, ఆర్థిక అధికారికీకరణ, పేదరిక నిర్మూలన, అంతర్జాతీయ స్థానం వంటి రంగాల్లో పురోగతి సాధించింది. గత రాజకీయ ఏర్పాట్లు దశాబ్దాల అవకాశాలు ఉన్నప్పటికీఈఫలితాలను సాధించలేక పోయాయి.

భారత్ ను నిజంగా గొప్ప దేశంగా చూడాలనుకునే భారతీయులు నిజమైన విద్యార్థి ఆందోళనలను, వాటిని ముసుగుగా వాడుకునే ఉద్యమాల నుంచి వేరుచేయాలి. భారత్ రాజకీయ అతీతంగా "కాక్రోచ్ హంటర్స్" ఏర్పాటు కావడం అవసరం. అంటే అలజడికి అలజడితో సమాధానం ఇవ్వడం కాదు. ఇది స్పష్టమైన, అరాజకీయ పౌర ప్రతిస్పందన -- సంస్థాగత విజయాలను రక్షించడం, బ్రాండింగ్ వెనుక ఉన్న ఆలోచనా కొనసాగింపును బహిర్గతం చేయడం, ఆకాంక్షను నాశనం కాకుండా నిర్మాణం వైపు మళ్లించడం. సంస్థాగత లక్ష్యం లేని వీధి శక్తి కేవలం శిథిలాలను మిగులుస్తుంది. ప్రదర్శనాత్మక కోపం స్థానంలో దేశ నిర్మాణం యొక్క ఓపికగల పనిని ఉంచనివారిదే భారత్ భవిష్యత్తు.

## సి ఎస్ ఆర్, ఎస్ ఏ ఎఫ్ నిధుల్లో భారీ అవకతవకలా?
## సింగరేణి నిధులతో ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్లపై సమగ్ర విచారణకు బీజేపీ డిమాండ్..



**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 17:** సింగరేణి ప్రభావిత గ్రామాల్లో సి ఎస్ ఆర్, ఎస్ ఏ ఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ల విషయంలో భారీ స్థాయిలో అవకతవకలు జరిగాయనే అనుమానాలు ఉన్నాయని బీజేపీ సత్తుపల్లి మండల అధ్యక్షుడు సాలి శివకృష్ణ ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.సత్తుపల్లి మండలంలోని సింగరేణి ప్రభావిత గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లను సాలి శివకృష్ణ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ.. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కేటాయించిన నిధుల వినియోగంపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ప్లాంట్ల ఏర్పాటుకు ఎంత నిధులు మంజూరు చేశారు? ఏ సంస్థకు పనులు అప్పగించారు? వాస్తవంగా ఎంత ఖర్చు చేశారు? ప్రస్తుతం ఎన్ని ప్లాంట్లు పనిచేస్తున్నాయి? నిర్వహణకు ఎంత ఖర్చు చేస్తున్నారు? అనే వివరాలను సింగరేణి యాజమాన్యం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.




ప్లాంట్లకు సంబంధించిన మంజూరు ఉత్తర్వులు, అంచనా వ్యయాలు, టెండర్ వివరాలు, బిల్లులు, కాంట్రాక్టర్ వివరాలు, నిర్వహణ ఖర్చులు, ప్రస్తుత పరిస్థితిపై పూర్తి సమాచారాన్ని సేకరిస్తామని తెలిపారు. నిధుల దుర్వినియోగం జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

సింగరేణి ప్రభావిత గ్రామాల ప్రజల సంక్షేమం కోసం కేటాయించిన నిధుల్లో పూర్తి పారదర్శకత ఉండాలని, ప్రతి రూపాయి ఎక్కడ ఖర్చు చేశారో ప్రజలకు లెక్క చెప్పాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యంపై ఉందన్నారు.

ఈ అంశాన్ని రాష్ట్ర, జిల్లా బీజేపీ నాయకుల దృష్టికి తీసుకెళ్లి ఆధారాలతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని సాలి శివకృష్ణ హెచ్చరించారు. "ప్రజల తాగునీటి కోసం కేటాయించిన నిధుల్లో ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకూడదు. ఆర్ ఓ ప్లాంట్లపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

## నీలాద్రిశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి




**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 17:** పెనుబల్లి మండలంలోని నీలాద్రి గ్రామంలో ఉన్న శ్రీ నీలాద్రిశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ మాసం పంచమి సందర్భంగా సోమవారం భక్తుల సందడి నెలకొంది.

ఉదయాన్నే ఆలయానికి చేరుకున్న భక్తులు మొక్కులు చెల్లించుకుని కోనేటిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రావణ మాసం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు నీలాద్రిశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల ఆధ్యాత్మిక సందడితో కళకళలాడింది. స్వామివారి దర్శనం అనంతరం భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

## బుర్ఖాలు ధరించి వచ్చి.. బంగారం చోరీ



**జహీరాబాద్, ఆగస్టు 17 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ పట్టణంలోని భవానీ మందిర్ రోడ్డులో ఉన్న న్యూ జై భవానీ జ్యువెలరీ షాపులో గుర్తుతెలియని నలుగురు మహిళలు బంగారు ఆభరణాల బాక్సును చోరీ చేసిన ఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్ ఐ లవ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సాయంత్రం సమయంలో బుర్ఖాలు ధరించిన నలుగురు మహిళలు దుకాణంలోకి వచ్చి నగలు చూపించాలని యజమానిని కోరారు. ఆభరణాలు చూపిస్తున్న సమయంలో దృష్టిని మరలించి, షాపులోని సుమారు ఏడు తులాల బంగారు ముక్కుపుడకలు ఉన్న బాక్సును అపహరించారు. షాపు యజమాని చెన్నూరి శివకుమార్ జహీరాబాద్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ లవర్ కుమార్ తెలిపారు. షాపులోని సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తూ నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# ధాన్యం నిల్వలకు సైలో టెర్మినళ్ల నిర్మాణం

## (హెచ్.ప్రతాప్)

తెలంగాణలో పెరుగుతున్న వరి ఉత్పత్తికి అనుగుణంగా ధాన్యం నిల్వ మౌలిక వసతులను ఆధునీకరించేందుకు ప్రభుత్వం సైలో బ్యాగ్ నిల్వ కేంద్రాలు, ఆధునిక ధాన్య సైలో టెర్మినల్స్ ఏర్పాటుపై దృష్టి సారించడం ప్రాధాన్యమైన చర్య. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.4,450 కోట్ల పెట్టుబడిని ప్రతిపాదించినట్లు సమాచారం. ప్రతి పంట సీజన్‌లో ఎదురవుతున్న నిల్వ సమస్య, ముఖ్యంగా వర్షాకాలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని సురక్షితంగా ఉంచడం, ఈ ప్రయత్నానికి ప్రధాన కారణం. బహిరంగ ప్రదేశాల్లో ధాన్యం నిల్వ చేయాల్సిన పరిస్థితుల్లో వర్షం, తేమ కారణంగా నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉండటంతో శాస్త్రీయ నిల్వ వ్యవస్థ అవసరం పెరిగింది.

ఆగస్టు 2026లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పౌరసరఫరాల శాఖ సమీక్షలో ఈ సమస్యపై తక్షణ కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అధిక వరి దిగుబడి ఉన్న నల్గొండ, సూర్యాపేట, నిజామాబాద్, పెద్దపల్లి, కామారెడ్డి జిల్లాల్లో సైలో బ్యాగ్ సదుపాయాలను పైలట్‌గా చేపట్టాలని నిర్ణయించారు. ప్రతి నియోజకవర్గంలో 50 నుంచి 100 ఎకరాల భూమిని ఈ కేంద్రాలకు కేటాయించే అంశాన్ని పరిశీలించడంతో పాటు, వాటి నిర్వహణలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయాలనే ప్రతిపాదన ఉంది.

ప్రస్తుతం రాష్ట్రంలో కేంద్ర పూల్ ధాన్యం కోసం సుమారు 31 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్నప్పటికీ, ఎఫ్‌సీఐ ప్రమాణాల ప్రకారం మరో 16.25 లక్షల టన్నుల సామర్థ్యం అవసరమని అంచనాలు సూచిస్తున్నాయి. గతంలో 22.61 లక్షల టన్నుల ఎఫ్‌సీఐ గోదాం సామర్థ్యంలో 21.72 లక్షల టన్నులు నిండిపోవడం నిల్వ వ్యవస్థపై ఉన్న ఒత్తిడిని స్పష్టంగా చూపుతోంది. ఈ పరిస్థితుల్లో సైలోల ఏర్పాటు కేవలం వర్షాకాలపు తాత్కాలిక సమస్యకు పరిష్కారం కాకుండా, రాష్ట్ర ఆహార ధాన్యాల నిర్వహణ వ్యవస్థకు దీర్ఘకాలిక మౌలిక వసతులుగా ఉపయోగపడే అవకాశం ఉంది.

వర్షాకాలంలో తక్షణ అవసరాలను తీర్చేందుకు గ్రామ, మండల స్థాయిలో ప్రైవేట్ గోదాములను ముందుగానే గుర్తించి లీజుకు తీసుకోవడం, ఫంక్షన్ హాళ్లు, పాత సినిమా థియేటర్లు, ఇతర షెడ్లను వినియోగించడం, ఎత్తైన ప్లాట్‌ఫారమ్‌లపై జర్మన్ టెంట్లను ఏర్పాటు చేయడం వంటి ప్రత్యామ్నాయాలను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది. దీనివల్ల ధాన్యాన్ని నేలపై నేరుగా నిల్వ చేయాల్సిన అవసరం తగ్గుతుంది.

దీర్ఘకాలికంగా రాష్ట్రంలో 20 ప్రాంతాల్లో ఆధునిక ధాన్య సైలోలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉంది. ప్రారంభ దశలో సుమారు 50,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో సైలో నెట్‌వర్క్ ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారు. సైలో టెర్మినల్స్‌లో తేమ, నాణ్యత పరీక్షలు, శుభ్రపరిచే యంత్రాలు, డ్రైయర్లు, యాంత్రిక లోడింగ్--అన్‌లోడింగ్, ఉష్ణోగ్రత--తేమ పర్యవేక్షణ వంటి సదుపాయాలను అనుసంధానిస్తే నిల్వ నష్టాలను తగ్గించవచ్చు.

అయితే రూ.4,450 కోట్ల స్థాయి పెట్టుబడి కావడంతో ప్రతి కేంద్రం సామర్థ్యం, భూమి లభ్యత, రహదారి--రైలు అనుసంధానం, నిర్వహణ వ్యయం, భవిష్యత్ వినియోగం వంటి అంశాలపై సమగ్ర ప్రణాళిక అవసరం. పైలట్ దశ అనుభవాలను సరిగ్గా అంచనా వేసి, అవసరమైన మార్పులతో రాష్ట్రవ్యాప్తంగా సైలో నెట్‌వర్క్‌ను విస్తరించగలిగితే ప్రతి వర్షాకాలంలో పునరావృతమయ్యే ధాన్యం నిల్వ సమస్యకు స్థిరమైన పరిష్కారం లభించే అవకాశం ఉంది.

# తీరంగా జెండా పండుగలో మోడీ ప్రసంగాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

## సిపిఐ (ఎమ్ ఎల్ ) రామచంద్రన్ పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్



హైదరాబాద్ ఆగస్ట్ 17 స్వాతంత్ర్య దినోత్సవం ప్రసంగం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ "ది మాగీ నక్సల్స్"అంటూ చేసిన వ్యాఖ్యలు వామపక్ష, ప్రజాస్వామ్య, వ్యవస్థను ప్రశ్నించే వారిపై మోదీ ప్రభుత్వం దాడి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు మోదీ స్పష్టం చేశారు,ఇది ప్రజాస్వామ్య హక్కుల కు,పౌర స్వేచ్ఛ కు పెద్ద ముప్పు, ప్రజా ఉద్యమ కారులకు. ప్రశ్నించే గొంతులను, రాజకీయ నాయకులను,"అర్బన్ నక్సలైట్"అంటూ ఇప్పటి వరకు అనేక రకాలుగా వేధించిన మోదీ ప్రభుత్వం, ఇప్పుడు మరింత విస్తృతంగా అణిచివేత చర్యలకు సిద్ధమవుతుంది నీ,సిపిఐ (ఎమ్ ఎల్ ) రామచంద్రన్ పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్, దళారీ, దోపిడి, బూర్జువ,పాలక మనువాద, బీజేపీ, =ూూ, ప్రభుత్వం మోదీ,అమిత్ షా కరుడు గట్టిన హిందూ మతోన్మాదుల ప్రభుత్వం పై మండి పడ్డారు, జాతీయ పతకానీ ఆవిష్కరణ అనంతరం దేశ ప్రజల ను ఉద్దేశించి చేసిన ప్రసంగం లో "ది మాగీ నక్సల్స్"(నక్సలైట్స్ మనస్తత్వం ఉన్న వ్యక్తులు) అంటూ కొత్త మాటను ఎత్తు కన్నారు, మోదీ ప్రభుత్వం వారిని దేశానికి కొత్త శత్రువులు అనిఅభివర్ణించారు ,వారిని ఒంటరి పాటు చేయాలని కోరారు,"అడవిలోని సాయుధ నక్సలైట్ లను నిర్మూలించ శీ, ఆ సంక్షోభం నుండి దేశాని విముక్తి చేయడంలో విజయం సాధించిన,సాయుధ నక్సలైట్స్ కనుమరుగైన"ది మాగీ నక్సల్స్ మిగిలే ఉన్నారని, మావోయిస్టు ఆ లోచన, భావజాలం, ఉన్న వ్యక్తులు బలంగానే ఉన్నారని,మావోయిస్టు భావజాలం అన్ని వర్గాల ప్రజల ను చాలా ప్రభావితం చేసిందని,వారు అవకాశం కోసం ఎదురు చూస్తున్నార నీ, ఈ ది మాగీ నక్సల్స్ ను గుర్తించి ఒంటరి చేయాలని మోదీ జాతి పాలను కోరారు

ఇదే సందర్భంగా బీజేపీ =ూూ ప్రభుత్వం మోదీ జాతి ప్రజా లకు చెప్పాల్సిన అంశాలు,కాశ్మీర్ నుండి కన్యాకుమారి,గోవా నుండి ఈశాన్య రాష్ట్రాల వరకు బీజేపీ =ూూ మోదీ అమిత్ షా ల ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో ప్రజా పరిపాలన నడుస్తోందని,

దండకారణ్యం నుండి మధ్య భారత దేశం మొత్తం అడవుల ను,అడివిలో ఉండే ఆదివాసి ప్రజలను తమ దోపిడీ కి అడ్డంగా ఉన్నారు అనే నేపథ్యంతో మావోయిస్టు ల ముద్రవేసి వేలాది మందిని కాల్చి చంపి,వేల మందిని జైల్లో పెట్టి, ఆదివాసి లను కాందిశీకులుగా మార్చి, అడివిలో ఉన్న న హా జ న ం వ ద ను, టా టా, బి ర్లా, అ దా నీ, అంబానీ, విదేశీ కార్పొరేట్ల కు అదివిని దారాదత్తం చేశామని, దేశ ప్రజలకు మోదీ చెప్పాల్సింది,

దేశ అడివి బిడ్డలని చంపి వారి శవాల దిబ్బ ల మీద జాతీయ పతకాన్ని ఎగుర వేసి కర్రీ గుట్టలను స్వాధీనం చేసుకొని,అదానీ, అంబానీ లకు ఇచ్చిన శీ అని,దేశంలో నీ రాజ్యాంగం లో రాసుకున్న హక్కుల ను అడుగుతున్న ప్రజల ను,నాయకులను,కార్యకర్తలను, నల్లా చట్టాల కింద,దేశ ద్రోహుల కింద , జైల్లో వేసి బెయిల్ రాకుండా చేసి,ప్రొఫెసర్ సాయిబాబా చావుకు కారణం మేమే అని మోదీ జాతి ప్రజా లకు చెప్పాల్సిన అవుసరం ఉన్నది, ప్రభుత్వ రంగ సంస్థ లను అన్నిశీ టిని,కారు చౌకగా ,అదానీ, అంబానీ చేతిలో పెట్టినశీ అనీ,ఒక్క ప్రజా పోరాట వీరుడు వీరమరణం పొందితే దాని స్పూర్తితో వేలాది మంది ప్రజ వీరులు పుడతారని ఇది శాస్త్రీయమైన దోపిడి రహిత పోరాటాలు ఏదో రూపేణాకొనసాగుతూనే ఉంటాయని , ఈ కనైన నక్సల్స్ సమస్య ను శాంతి భద్రత సమస్య గాకాకుండా,ఆర్థిక,సామాజిక,రాజకీయ సమస్యలు గా గుర్తించి,బీజేపీ ప్రభుత్వం నక్సల్స్ తో చర్చలుజరపాలని,ఎంతోమందిఅమాయకులు జైల్లో మగ్గుతున్నారు , వారి నీ రాజకీయ ఖైదీలు గా గుర్తించి బేషరతు గా విడుదల చేయాలి అని మోదీ ప్రభుత్వం నీ డిమాండ్ చేశారు

# భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బహుభాషా కవిసమ్మేళనం.



హైద్రాబాద్ ఆగస్ట్ 17;శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో బహుభాషా కవిసమ్మేళనం, మానవతావాది శ్రీ ఉమ్మడిసింగు హనుమంత రావు స్మారక సాహితీ పురస్కారం ప్రదానోత్సవం గానసభ కళావేదికలో ఘనంగా నిర్వహించారు. కవి సమ్మేళనం లో జై.వి.కుమార్, డా. నిక్షలబొల్లిముంత వెంకట రమణ,బి.రామ కృష్ణ,మిద్దె సురేష్, కనకాచారి, విజయ కుమార్,సుతారపు వెంకటనారాయ ,ప్రభాకరరావు, గుళ్ళపల్లి ఆంజనేయులు రాజయ్య, తధితరులు కవితా గానం చేశారు.

# పేదింట ఆడపడుచు వివాహానికి వెస్సో సాయం




హైద్రాబాద్ ఆగస్ట్ 17; కాకినాడ జిల్లా కత్తిపూడి కి చెందిన తాళాబత్తుల బ్రహ్మం (44) రోజువారీ వేతనానికి కర్ర పని చేసుకుంటూ అతి తక్కువ ఆదాయం పొందుతున్నారు.

ఈ పరిస్థితుల్లో ఆయన కుమార్తె పావని వివాహం ఆగస్టు 16న జరుగనుంది. కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉండటంతో, తన కుమార్తె వివాహాన్ని సక్రమంగా నిర్వహించడానికి అవసరమైన ఖర్చులను భరించే స్థోమత ఆయనకు లేదు. అత్యంత నిరాడంబరంగా తమ ఇంటి ముంగిటే జాతీయ రహదారి పక్కన వివాహం నిర్వహించాల్సిన పరిస్థితి ఉంది! ఈ పరిస్థితుల్లో స్థానిక సంఘ నాయకుల సహాయంతో వెస్సో ట్రస్ట్ సేవా కార్యక్రమాల గురించి తెలుసుకున్న తండ్రి తమ పరిస్థితి వివరించి, పావని వివాహానికి ఆర్థిక సహాయం అందించమని వెస్సో ట్రస్టు ను కోరారు. వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో వారికి 54,116/- రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ పేద వధువు వివాహానికి బాసటగా నిలిచిన గౌరవ దాతలు అందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.

# జాతీయ గేయం 'వందేమాతరం'ను కాంగ్రెస్ అగౌరవపరచడం దేశద్రోహ చర్య

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాశీచందర్ రావు**
**వందేమాతరం ఆలాపన వేళ కాంగ్రెస్ అగ్రనేతల బాధ్యతారాహిత్యం -- యావత్ దేశానికి క్షమాపణ చెప్పాలిలి**
**అడవుల్లో నక్సలిజం అంతమవుతుంటే.. నగరాల్లో వర్సిటీలను అడ్డాగా చేసుకుంటున్న 'దిమాగీ నక్సల్స్'లి**
**దేశ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను విద్యార్థి లోకం తిప్పికొట్టాలి: ఎన్. రాశీచందర్ రావు**

హైద్రాబాద్ జులై 17;చారిత్రాత్మక జాతీయ గేయం 'వందేమాతరం' 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా దానిని సంపూర్ణంగా ఆలపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తే, కాంగ్రెస్ అగ్రనేతలు వ్యవహరించిన తీరు అత్యంత గర్హనీయమని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాశీచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

జాతికి కాంగ్రెస్ బహిరంగ క్షమాపణ చెప్పాలిలి



వందేమాతర ఆలాపన జరుగుతున్న సమయంలో సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ వంటి కాంగ్రెస్ అగ్ర నాయకులు తీవ్ర అసహనం, నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించారని మండిపడ్డారు. స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరిపోసిన పవిత్ర గేయాన్ని అవమానించడం దేశానికి వ్యతిరేకంగా చేసిన క్షమించరాని పాపమని పేర్కొన్నారు. ఈ బాధ్యతారాహిత్య వైఖరికి కాంగ్రెస్ నాయకత్వం బేషరతుగా యావత్ భారత జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

నగరాల్లో 'అర్బన్ / దిమాగీ నక్సల్స్' కుట్రలులి గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ... దేశంలో కుహనా లౌకికవాదం, మేధావుల ముసుగులో కొందరు విద్యార్థుల్లో దేశ వ్యతిరేక భావజాలాన్ని నూరిపోస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ ఉక్కుపాదంతో అడవుల్లో నక్సలైట్లు తుపాకులు వదిలి లొంగిపోతుంటే, నగరాల్లో తిష్టవేసిన "అర్బన్ నక్సల్స్" విశ్వవిద్యాలయాల్లో 'తుక్డే తుక్డే' ముఠాలను తయారుచేస్తూ దేశ భద్రతకు ముప్పుగా మారుతున్నారని హెచ్చరించారు.

విద్యార్థి లోకానికి పిలుపు

మేధావుల రూపంలో తిరుగుతూ యువత ఆలోచనలను విషతుల్యం చేస్తున్న అర్బన్ నక్సల్స్ కుట్రలను విద్యార్థులు ఎక్కడికక్కడ అప్రమత్తమై తరిమికొట్టాలని శ్రీ ఎన్. రాశీచందర్ రావు పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు యువతరం ముందుండాలని కోరారు.

# కల్లూరు మండలంలో పర్యటించిన సండ్ర వెంకట వీరయ్య పలువురికి పరామర్శ



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 ప్రజాబలం:**ఇటీవల కాలంలో శాస్త్ర చికిత్స చేపించుకున్న కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో గల ప్రముఖ వ్యాపారవేత్త చారు గుండ్ల అచ్యుతరావు, యజ్ఞ నారాయణపురం మాజీ సర్పంచ్ ప్రస్తుత ఉప సర్పంచ్ అయినా రాయి. సూర్యనారాయణను వారి స్వగృహాలకెళ్ళి పరామర్శించి, ఆరోగ్య యోగ క్షేమాలను అడిగి, డాక్టర్ల సూచన మేరకు తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కల్లూరు మునిసిపల్ కౌన్సిలర్లు లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ, మహమ్మద్ ఇస్మాయిల్, దార్ల నరసింహారావు, ఇంతియాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాటంనేని వెంకటేశ్వరరావు, పెద్ద బోయిన మల్లేశ్వరరావు, లింగాల గ్రామ సర్పంచ్ వేము. కృష్ణ,మేకల కృష్ణ, జయ బాబు రెడ్డి, షేక్ కమ్లి, కొరకోప్పు ప్రసాద్, చిలంశెట్టి కిరణ్ కుమార్, రాచమల్ల నాగేశ్వరరావు, ఉబ్బన. వెంకటరత్నం, కళ్యాణ కిషోర్, కాటేపల్లి రజనీకాంత్, సయ్యద్ రావుఫ్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కట్ట ఆర్లప్ప, బొల్లం వెంకటేశ్వర్లు, ఖమ్మం పాటి రమేష్, సామేలు,రామవరపు. ప్రసాద్, చుండూరి. శ్రీను,నాగేశ్వరరావు, బానోత్. బాలు, నరేందర్ రెడ్డి, మౌర్య, బుడ్డా, సన్నీ కృష్ణ, వేణు, నవాబ్,తదితరులు పాల్గొన్నారు.

## మీర్పేట్లో పార్క్ చేసిన ఆటోకు నిప్పు

హైదరాబాద్ మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పార్క్ చేసిన ఆటోకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. జిల్లెలగూడ డీఎన్ఆర్ కాలనీలో సోమవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆటోలో మంటలు చెలరేగడాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఘటనాస్థలిలో పెట్రోల్ బాటిల్ను పోలీసులు గుర్తించారు. కుటుంబ వివాదం నేపథ్యంలో తన అల్లుడే ఆటోకు నిప్పు పెట్టి ఉండొచ్చని చందు ఆరోపించారు. ఆటో యజమాని చందు ఫిర్యాదు మేరకు సీసీటీవీ ఫుటేజ్ను పరిశీలిస్తూ నిందితులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు.

# యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ?

# రూ.72 వేల వరకు ఆర్థిక సహాయం.

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, ఆగస్టు 17:** టెక్నాలజీ రంగంలో యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి శ్రీమతి ఎం. రాధిక తెలిపారు.

పన్నెండో తరగతి పూర్తి చేసి, 18 సంవత్సరాలు నిండిన యువత ఈ శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. అన్ని విద్యా విభాగాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, ముఖ్యంగా మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

మొత్తం 15 నెలల పాటు నిర్వహించే ఈ శిక్షణలో మూడు నెలల పాటు ప్రాజెక్టు ఆధారిత పరిశ్రమ శిక్షణ, నిపుణుల మార్గదర్శకత్వం, నిరంతర ఉపాధి మార్గదర్శనం అందించనున్నట్లు వెల్లడించారు. శిక్షణ అనంతరం అర్హత సాధించిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు, గుర్తింపు పొందిన ధ్రువపత్రాలు అందజేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమం పూర్తిగా ఉచితంగా నిర్వహించబడుతుందని, నమోదు నుంచి శిక్షణ, ధ్రువపత్రాల జారీ, ఉద్యోగ అవకాశం కల్పించే వరకు అభ్యర్థుల నుంచి ఎలాంటి రుసుము వసూలు చేయబోమని స్పష్టం చేశారు. అర్హత కలిగిన అభ్యర్థులకు శిక్షణ కాలంలో రూ.72 వేల వరకు ఆర్థిక సహాయం అందించే అవకాశం ఉందని తెలిపారు.

ప్రస్తుతం కేవలం 30 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయనిఓ ఆసక్తి మరియు అర్హత కలిగిన యువత వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం మేడ్చల్‌లోని సి.ఎం.ఆర్. ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

మరిన్ని వివరాల కోసం ఠ8328034896, 91213236938ఠ ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చని, act@edunetfounda-tion.org](mailto:act@edunetfoundation.org)కు సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి అధికారి తెలిపారు.

# నెహ్రూ నగర్ అంబా భవాని ఆలయంలో

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ,ఆగస్టు 17,( ప్రజాబలం ప్రతినిధి )**రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని నెహ్రూ నగర్ శ్రీఅంబాభవాని ఆలయ ప్రాంగణంలో నాగుల పంచమి వేడుకలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని పుట్ట వద్దకు స్థానిక మహిళలు, భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, భక్తులు బారులుతీరి పుట్టలో పాలు, పూలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు చిలక నారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా భక్తుల తాకిడి విశేషంగా పెరిగిందని ఆయన తెలిపారు. అమ్మవారి దయతో కోరిన కోర్కెలు తీర్చే మహిమాన్విత ప్రదేశంగా ఈ ఆలయం ప్రసిద్ధి చెందిందని, భక్తులందరికీ ఆయురారోగ్యాలు కలగాలని పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గాజుల భాస్కర్, తాటి వెంకన్న, బూర బాబి, వార్డు కౌన్సిలర్ దూడం రజిని-శ్రీనివాస్ స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.



# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి –

# కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 17 ,(ప్రజాబలం ప్రతినిధి)** ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను అధికారులు బాధ్యతగా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ ఆడిటోరియంలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజావాణిలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 136 అర్జీలను స్వీకరించి, సంబంధిత అధికారులకు బదిలీ చేశారు. డివిజన్ స్థాయిలో సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయానికి 2, వేములవాడ ఆర్డీఓ కార్యాలయానికి 7 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాలోని ఎంపీడీఓ కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 107 దరఖాస్తులు అందాయి మండలాల వారీగా తంగళ్ళపల్లి 20, ముస్తాబాద్ 18, కోనరావుపేట 15, బోయినపల్లి 11, వీర్నపల్లి 8, ఇల్లంతకుంట 7, గంభీరావుపేట 7, వేములవాడ అర్బన్ 7, ఎల్లారెడ్డిపేట 7, వేములవాడ రూరల్ 5, చందుర్తి 2, రుద్రంగి 0. మండల, డివిజన్ స్థాయిల్లోనూ అర్జీలను ఆన్‌లైన్ చేస్తున్నందున ప్రజలు స్థానికంగానే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే సండ్ర భేటీ

## పార్టీ బలోపేతం.. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటంపై చర్చ



**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 17:** సత్తుపల్లి మండల, పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన పలు అంశాలపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు.

పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేయడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. గ్రామాలు, వార్డుల స్థాయిలో పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలని సండ్ర సూచించారు.

పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజలకు మరింత చేరువ కావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు.



# ఎయిడ్స్ నియంత్రణపై విస్తృత ప్రచారం చేయాలి

# . కలెక్టర్ గరిమ అగ్రవాల్




**రాజన్న సిరిసిల్ల జిల్లా ,ఆగస్టు 17,( ప్రజాబలం ప్రతినిధి )**ఎయిడ్స్ నియంత్రణపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ వద్ద వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి, టోల్ ఫ్రీ నంబర్ 1097, క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత రోగ నిర్ధారణ పరీక్షలు, మందులు, కౌన్సెలింగ్ సేవలపై ప్రజల్లో చైతన్యం తేవాలని, విద్యార్థులు, యువతకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, డీఎంహెచ్ఓ ఏంజెలా ఆల్ఫ్రెడ్, డీఈఓ మొండయ్య తదితరులు పాల్గొన్నారు.




# నూతన టీ కేఫ్ ను ప్రారంభించిన ఫాదర్

# ఆనంద్,మాజీ సర్పంచ్ శరత్ బాబు.



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 17 ప్రజాబలం:**తల్లాడలోని గవర్నమెంట్ స్కూల్ ఎదురుగా ఫిన్ కేర్ బ్యాంకు ప్రక్కన నూతనంగాప్రవీణ్ టీ కేఫ్ నీ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తల్లాడ లూర్థుమాత చర్చి ఫాదర్ ఆనంద్, మిట్టపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పొట్రు శరత్ బాబు పాల్గొని రుబ్బెన కట్ చేసి నూతన షాప్ ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన వ్యాపార అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్లాలని వ్యాపార అభివృద్ధికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేసి కేఫ్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో అమ్మటపూడి శ్రీనివాస్ (ఉప సర్పంచ్) జల్ధి మహేష్ (సన్ డైరెక్ట్ డీలర్) కందుల వేంకటి,శివారెడ్డి జల్ధి వేంకటేష్,జల్ధి రమేష్ ,ఎండీ రఫీ, కొండ దర్గయ్య తల్లాడ లక్ష్మీ గణపతి రియల్ ఎస్టేట్ వారు, ఉబ్బన మంగపతి, మాగంటి మహేష్ టీ కేఫ్ నూతన వ్యాపారం అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు

## డీఎస్సీని బాధ్యతాయుతంగా నిర్వహించాం: లోకేశ్

డీఎస్సీ పరీక్షను చాలా బాధ్యతగా తీసుకొని నిర్వహించామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏటా డీఎస్సీని నిర్వహిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిమని, మొత్తం 148 రోజుల్లోనే డీఎస్సీ నియామకాలు పూర్తి చేశామన్నారు. అలాగే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో తెదేపా ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు అమలుచేసిందని వివరించారు. టీచర్ల నియామకాలు, బదిలీలు పారదర్శకంగా ఉండాలన్న సీఎం ఆదేశాల మేరకు పనిచేస్తున్నామన్నారు.

# రాష్ట్ర వంజరి సంఘం ఉపాధ్యాక్షులు యెదుగని వెంకటేశంకు ' స్నేహశీలి ' అవార్డు ప్రధానం






**ని జాంపేట్ మండల ప్రజాబలం ప్రతినిధి:**తెలంగాణా రాష్ట్ర వంజరిసంఘం లో80వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని వంజరి సంఘంలో రాష్ట్ర వంజరి సంఘం ఉపాధ్యాక్షులు యెదుగని వెంకటేశంను ఘనంగా సత్కరించడం జరిగినది.సంఘానికి ఆయన అందిస్తున్న సేవలను గుర్తించి " స్నేహశీలి" అవార్డును అందజేయడం జరిగినది. ఈసందర్భంగా వెంకటేశం మట్లాడుతూ తన సేవలను గుర్తించి స్నేహశీలి అవార్డుతో సత్కరించినందుకు సంఘం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. వంజరి సంఘం అభివృద్ధికి భవిష్యత్తులోనూ తన వంతు కృషి చేస్తానన్నారు.కాంగ్రెస్ నాయకులు మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హనుమంతరావ్ నిజాంపేట్ మండలం చల్మెడ గ్రామానికి విచ్చేసిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర వంజరి సంఘం ఉపాధ్యాక్షులు యెదుగని వెంకటేశం . రాష్ట్ర వంజరి సంఘం ఉపాధ్యాక్షులు యెదుగని వెంకటేశంకు " స్నేహశీలి" అవార్డు అందుకున్నందున మైనంపల్లి హనమంతరావ్ శాలువ కప్పి సన్మానించినారు.

## సింగూర్ ప్రాజెక్ట్ వద్ద గుర్తుతెలియని మృతదేహం లభ్యం






**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు17 (ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా:** పుల్కల్ మండలం సింగూరు పార్కు పక్కన ఉన్న చెట్లలో సుమారు (45 ) సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించినట్లు పుల్కల్ ఎస్ఐ,ఎన్, విశ్వజన్, నిన్న ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం తెలియజేశారు, మృతుడి శరీరంపై తెల్లని బనియన్ నల్లటిప్యాంటు ధరించి ఉన్నట్లు, పేర్కొన్నారు, మృతుని పక్కన కాలేజీ బ్యాగుఉందన్నారు, స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు, అక్కడికి చేరుకున్నట్లు తెలిపారు,కేసున నమోదు చేసుకొని,మృతదేహాన్ని సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీకి, తరలించినట్లు తెలిపారు, మృతుని వివరాలు తెలిసిన వారు ఎవరైనా పుల్కల్ ఎస్సై,8712656754,కి లేదా పుల్కల్ పోలీస్ స్టేషన్ నం, 8712661837,కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు..

# నాగుల పంచమి వేడుకలకు భక్తుల సందడి



**జహీరాబాద్ ఆగస్టు 17 ప్రజాబలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా నాగుల పంచమి వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. జహీరాబాద్ పట్టణంలోని నాగదేవత ఆలయంతో పాటు మహేంద్ర కాలనీలోని నాగదేవత ఆలయంలో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగదేవతకు పసుపు, కుంకుమ, పూలతో పూజలు చేసి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. నియోజకవర్గంలోని జహీరాబాద్, న్యాల్కల్, కోహిర్, ఝరాసంగం, మొగుడంపల్లి మండలాల పరిధిలోని వివిధ గ్రామాల్లోనూ నాగుల పంచమి వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయాల వద్దకు మహిళలు తరలివచ్చి నాగదేవతను దర్శించుకుని కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. పలు ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించడంతో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

# ములుగు అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నేతల తప్పుడు ప్రచారం

### జిల్లా ఆత్మ చైర్మన్ చిటమట రఘు.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 17 ఏటూరునాగారం** ములుగు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలకు తెరలేపుతున్నారని జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు మండిపడ్డారు.. ఆగస్టు 16న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ములుగు నియోజకవర్గానికి విచ్చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ.16,007 కోట్లతో భారీ ప్రణాళికకు ములుగు వేదికగా శ్రీకారం చుట్టడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు చేసిన అసత్య ఆరోపణలు, తప్పుడు ప్రచారాలపై చిటమట రఘు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

గత పదేళ్లలో ఏం చేశారు..?

ములుగు నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు, గత పదేళ్ల పాలనలో ములుగు నియోజకవర్గానికి ఏం చేశారో ప్రజలకు వివరించాలని చిటమట రఘు ప్రశ్నించారు.

అభివృద్ధి పనులపై ఆధారాలతో మాట్లాడకుండా తప్పుడు ప్రచారాలు చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని అన్నారు. రాజకీయ విమర్శలు చేయడం కంటే, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను స్వాగతించే బాధ్యత ప్రతిపక్ష పార్టీలకు కూడా ఉందన్నారు.

రూ.16,007 కోట్లతో గ్రామీణ రహదారుల అభివృద్ధి.

రాష్ట్రవ్యాప్తంగాగ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.16,007 కోట్లతో భారీ ప్రణాళికను చేపట్టిందని రఘు తెలిపారు.

ఈ ప్రణాళికలో భాగంగా 2,145 రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు 7,448 కిలోమీటర్ల మేర గ్రామీణ రహదారులకు మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టనున్నారని తెలిపారు

గ్రామ పంచాయతీల నుంచి మండల కేంద్రాలు, ప్రధాన రహదారులకు మెరుగైన అనుసంధానం కల్పించడం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ములుగు పర్యటనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ములుగు నియోజకవర్గ అభివృద్ధికి మరింత ఊతమిస్తాయని తెలిపారు.

మంత్రి సీతక్క నాయకత్వంలో అభివృద్ధి పథంలో ములుగు.

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క గారి నాయకత్వంలో ములుగు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చిటమట రఘు తెలిపారు.

రోడ్లు, విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, సంక్షేమం తదితర రంగాల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.

బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకుని, ప్రజలకు జరుగుతున్న అభివృద్ధిని గుర్తించాలి. రాజకీయ విమర్శల కోసం అసత్యాలను ప్రచారం చేయడం కాకుండా, ములుగు అభివృద్ధికి కలిసి రావాలి. అభివృద్ధికి జై కొట్టాలి" అని చిటమట రఘు సూచించారు.ములుగు నియోజకవర్గ ప్రజలు వాస్తవాలను గమనిస్తూ, జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించాలని ఆయన కోరారు.

# యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో నాగుల పంచమి వేడుకలు




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 17 రామప్ప** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని రామప్ప దేవాలయంలో నాగుల పంచమి సందర్భంగా ఘనంగా భక్తిశ్రద్ధలతో మహిళలు ఈరోజు ఉదయం 6 గంటలకు వెళ్లి 10 గంటల వరకు కుటుంబ సమేతంగా కాకతీయులు నిర్మించిన పురాతన ఉమా లింగేశ్వర స్వామి ఆలయంలో వెలసిన గుట్టలో పాలు పోసే కార్యక్రమాన్ని వేదమంత్రాలచే ప్రారంభించారు పెద్ద ఎత్తున మహిళలు పుట్ట వద్దకు చేరుకొని పూజలు ఆచరించారు పిల్లాపాపలను చల్లగా చూడాలని ఎలాంటి నాగసాపాలు లేకుండా చూడాలని నాగన్న కోరారు

# ప్రజావాణిలో ప్రజల గోడు వినేదెవరు?

**. కలెక్టర్ దరఖాస్తులు స్వీకరిస్తుండగానే అధికారుల కునుకుపాట్లు.**

**. గతంలో ఫోన్లలో బిజీ, ఇప్పుడు నిద్రలో బిజీ!**

**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 17( ప్రజాబలం ప్రతినిధి )**ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాల్సిన ప్రజావాణి వేదికలోనే కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తూ వారి సమస్యలను ఆలకిస్తున్న సమయంలోనే కొందరు అధికారులు కునుకుపాట్లు తీస్తున్న దృశ్యం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.ఇటీవల ఇదే ప్రజావాణిలో కొందరు అధికారులు ప్రజల సమస్యలు వినాల్సిన సమయంలో సెల్‌ఫోన్లలో బిజీగా ఉన్నారంటూ వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఆ ఘటనపై చర్చ జరుగుతుండగానే తాజాగా అధికారుల కునుకుపాట్లకు సంబంధించిన దృశ్యాలు బయటకు రావడం "ప్రజావాణి అంటే అధికారులకు బాధ్యతా వేదికా? లేక కాలక్షేప వేదికా?" అనే ప్రశ్నలను ప్రజల్లో రేకెత్తిస్తోంది.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో ఆశతో ప్రజావాణికి వస్తారు. గంటల తరబడి వేచి ఉండి తమ దరఖాస్తులను అధికారులకు అందజేస్తారు. అలాంటి సమయంలో అధికారులు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టకుండా ఫోన్లలో నిమగ్నం కావడం, కునుకులు తీయడం వంటి దృశ్యాలు కనిపిస్తే బాధితుల పరిస్థితి ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



"ప్రజల సమస్యలు వినాల్సిన చోటే అధికారులు నిద్రిస్తే.. ఇక ప్రజలు తమ గోడు ఎవరికి చెప్పుకోవాలి?" అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

కలెక్టర్ సమక్షంలోనే ఇలాంటి పరిస్థితులు కనిపిస్తుంటే సాధారణ రోజుల్లో అధికారుల పనితీరు ఎలా ఉంటుందో ఉన్నతాధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తుపై అధికారులు బాధ్యతగా స్పందించేలా పర్యవేక్షణ ఉండాలని, ప్రజల సమయాన్ని--వారి సమస్యలను గౌరవించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజావాణి ప్రజల గోడు వినిపించే వేదిక కావాలి.. అధికారుల కునుకులకు వేదిక కాకూడదని ప్రజలు కోరుతున్నారు.

# పేద కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం

**జహీరాబాద్, ఆగస్టు 17 ప్రజాబలం ప్రతినిధి:** మండలంలోని అల్గోల్ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన మహిళ అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామ సర్పంచ్ చల్ల శ్రీనివాస్‌రెడ్డి మానవతా దృక్పథంతో ఆ కుటుంబానికి అండగా నిలిచారు. వెంకటాపూర్ గ్రామానికి చెందిన శ్యామలమ్మ కుమార్తె అనారోగ్య కారణాలతో సోమవారం అల్గోల్ గ్రామంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న అల్గోల్ గ్రామ సర్పంచ్ చల్ల శ్రీనివాస్‌రెడ్డి మృతురాలి కుటుంబ పరిస్థితిని గమనించి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆపద సమయంలో తమకు అండగా నిలిచి ఆర్థిక సాయం చేసిన సర్పంచ్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సర్పంచ్ మానవతా దృక్పథాన్ని అభినందించారు.

# ప్రజావాణికి నాలుగు అర్జీలు




**జహీరాబాద్, ఆగస్టు 17 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల ప్రజావాణికి నాలుగు అర్జీలు అందినట్లు ఎంపీడీవో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగిన ప్రజావాణిలో వచ్చిన నాలుగు అర్జీలూ రెవెన్యూ శాఖకు సంబంధించినవేనని పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజావాణిలో తహసీల్దార్ దశరథ్, మహేందర్‌రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి - షాదీ ముబారక్‌ను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెసు




**గండిపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 17 ఆగస్టు 2026**పేదింటి ఆడబిడ్డల పెళ్లిలకు కల్యాణలక్ష్మి – షాదీ ముబారక్ పేరున ఇంటి మ్యానమామగా కట్న కానుకలను సమర్పించు కొన్న మహాను భావుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని ప్రతి ఆడపడుచుకు తెలుసు. కాంగ్రెస్ హస్తం పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం ఆడ బిడ్డలకు తులం బంగారం ఇస్తామని మొండి చెయ్యి చూపించడమే కాకుండా అట్టి మహత్తర కల్యాణ లక్ష్మి కార్యక్రమంను నిర్వీర్యం చేస్తూ ఏకంగా ఎత్తివేసే కుట్రలో భాగంగా దురుద్దేశంతో హైకోర్టులో కౌంటర్ వేయకుండా ఉండడం, హైకోర్టు తీర్పు సాకుతో పేదింటి ఆడబిడ్డల భరోసాకు తూట్లు పొడిచి, ప్రతిష్ఠాత్మకంగా కే.సి.ఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా రద్దు చేసి, ఎత్తి వేసేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతుందని అట్టి కుట్రలను అడ్డుకోవడానికి, నిరసనగా మణికొండ, నెక్నంపూర్ భారత రాష్ట్ర సమితి పార్టీ కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువనాయకులు, స్థానిక పార్టీ అభిమానులు, ప్రజలు కలసి కట్టుగా గండిపేట మండల అధికారి కార్యాలయం వద్ద తాసీల్దార్ లేనందున డిప్యూటీ తహసీల్దార్కు నిరసన తెలియ పరుస్తు వినతి పత్రం అందజేసిన వారిలో సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, సుమనళిని, సుమన్, షకీలా రెడ్డి, రేఖ, శేఖర్ తదితరులు కలరు.

# ప్రజల సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం

## మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 17 ములుగు** సోమవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చే ప్రజల నుంచి దరఖాస్తులను క్రమపద్ధతిలో స్వీకరించాలని, స్థానికంగా పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను సంబంధిత జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు పంపించి వాటిపై సమాధానం తెప్పించి దరఖాస్తుదారులకు తెలియజేయాలని అన్నారు.

గ్రీవెన్స్‌కు వచ్చే ప్రతి దరఖాస్తుదారుడి సెల్‌ఫోన్ నంబర్‌ను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సమాచారం అందించాలన్నారు. సమస్య పరిష్కారానికి ఎంత సమయం పడుతుందో ముందుగానే తెలియజేయడంతో పాటు, నిర్ణీత సమయంలో దరఖాస్తు పరిష్కారమైందా లేదా, పరిష్కారం కాకపోతే కారణం ఏమిటనే విషయాన్ని సంబంధిత వ్యక్తికి స్పష్టంగా తెలియజేయాలని పేర్కొన్నారు.

అత్యవసర సమస్యల విషయంలో అధికారులు వెంటనే స్పందించి చర్యలు ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లా లేదా రాష్ట్ర స్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలకు అవసరమైన సమయాన్ని అంచనా వేసి, కనీసం వారం రోజుల్లో దరఖాస్తుదారులకు పురోగతిపై సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు ఒకే సమస్య కోసం పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకూడదన్నారు.

మండలాల వారీగా గ్రీవెన్స్ కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించడం ద్వారా జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజల సంఖ్య తగ్గడంతో పాటు స్థానికంగానే సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అధికారులు విధులను బాధ్యతగా, చిత్తశుద్ధితో నిర్వహించి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కార దిశగా పరిశీలించాలని సూచించారు.

ఒంటరి మహిళలు, వితంతువులకు, సంబంధించిన పింఛన్ దరఖాస్తులను ఈ నెల 31వ తేదీలోగా అన్ని గ్రామాల నుంచి పూర్తిస్థాయిలో స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. వికలాంగులు, గీత కార్మికులు, నేత కార్మికులు, తలసేమియా బాధితులు తదితర అర్హుల పింఛన్లకు ప్రభుత్వం దశలవారీగా చర్యలు చేపడుతోందని తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోలేదనే పరిస్థితి తలెత్తకుండా ఎంపీడీఓలు, తహసీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా మారుమూల గ్రామాలు, అంతర్గత వాడలు, గూడేల్లో పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలన్నారు. పస్రా, గోవిందరావుపేట, చల్వాయి తదితర ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చామని, ఎస్టీ తండాలు, గూడేల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సుమారు రూ. 50 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అంతర్గత, సీసీ రహదారుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, తహసిల్దార్ సృజన్ కుమార్, ఎంపీడీవో వరుణ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ రాజ్ ఏఈ కుటుంబం ఆత్మహత్య

రాజమండ్రి తూర్పుగోదావరి జిల్లాలో విషాద ఘటన జరిగింది. రాజమహేంద్రవరం సమీపంలో గోదావరిలోకి దూకి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్యాయత్నం చేసినట్లు సమాచారం. పంచాయతీరాజ్ ఏఈ నూకరాజుతో పాటు ఆయన భార్య మీనా, కుమార్తె సౌజన్య, మనవడు గోదావరిలోకి దూకినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో మనవడిని మత్స్యకారులు ప్రాణాలతో కాపాడారు. నూకరాజు, ఆయన భార్య మీనా, కుమార్తె సౌజన్య గోదావరిలో గల్లంతయ్యారు. వారి కోసం పోలీసులు, గజ ఈతగాళ్లు, మత్స్యకారులు గాలింపు చర్యలు చేపట్టారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 17 కలెక్టరేట్**సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 28 దరఖాస్తులు అందగా, వాటిలో భూ సమస్యలకు సంబంధించి 03, ఇందిరమ్మ ఇండ్లకు 05, పెన్షన్లకు 07, ఇతర శాఖలకు సంబంధించినవి 13 దరఖాస్తులు ఉన్నాయి.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తుకు అధికారులు ప్రాధాన్యతనిస్తూ, నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ముళ్లకట్ట బ్రిడ్జి నిర్మాణం కాంగ్రెస్ హయాంలోనే ప్రారంభమైంది కాంగ్రెస్ నేతలు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 17** ఏటూరునాగారం బిఈ సందర్భంగా జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నూరు బాలరాజు గార్లు మాట్లాడుతూ.

ముళ్లకట్ట బ్రిడ్జి నిర్మాణానికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కేంద్ర మంత్రిగా, ఎంపీగా ఉన్న బలరాం నాయక్ నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులను ప్రారంభించారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం చివరి దశకు చేరుకున్న సమయంలో ప్రభుత్వం మారిందని తెలిపారు.

బిఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాలను అనుసంధానం చేసే కీలకమైన ముళ్లకట్ట బ్రిడ్జి నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తే, అనంతరం అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం ఆ పనులకు శిలాఫలకం వేసి, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి చేతుల మీదుగా ప్రారంభించడం సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు.

బినాడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు టీఆర్ఎస్ ప్రభుత్వం తమదైన ముద్ర వేసుకుని, తామే అభివృద్ధి చేశామని చెప్పుకునే ప్రయత్నం చేసిందని వారు ఆరోపించారు. నాడు కేసీఆర్ ముళ్లకట్ట బ్రిడ్జికి ఎలా శిలాఫలకం వేసి ప్రారంభించారో ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

బిగత పదేళ్ల టీఆర్ఎస్ పాలనలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన అభివృద్ధి పనులను సైతం తమ ఖాతాలో వేసుకునేందుకు ప్రయత్నాలు చేశారని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు.

ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు విమర్శించడం సిగ్గుచేటని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విమర్శలు చేసే నైతిక అర్హత బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని వారు మండిపడ్డారు...

బిముళ్లకట్ట బ్రిడ్జి విషయంలో వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని, అభివృద్ధి పనుల చరిత్రను వక్రీకరించకుండా ఎవరి హయాంలో ఏ పని ప్రారంభమైందో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు.

బికాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం తమ ఖాతాలో వేసుకున్న తీరును ప్రజలు గమనించారని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ ఎండీ ఖలీల్ ఖాన్, ఆర్టీఏ మెంబర్ వసంత శ్రీనివాస్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు....

# ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత

## ఎడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఆగస్టు 17:**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో సోమవారం రోజున నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్ మరియు జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) మాలతి ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, ప్రజావాణిలో సమర్పించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరిధిలో త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ రోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు, దరఖాస్తుదారులు మొత్తం 92 అర్జీలను అధికారులకు సమర్పించారు. ఇందులో ప్రధానంగా రెవెన్యూ, భూసంబంధిత సమస్యలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, పింఛన్లు, డ్రైనేజీ, రహదారులు, తాగునీటి సరఫరా వంటి పౌర సమస్యలు, ఆసరా పింఛన్లు మరియు ఇతర సంక్షేమ పథకాల పై దరఖాస్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలోని అన్ని శాఖల జిల్లా అధికారులు (డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్), కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్--యాదగిరిగుట్ట బస్సు సర్వీసును ప్రారంభించిన ఆవుల రాజిరెడ్డి

## నర్సాపూర్ నుండి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి బస్సు సౌకర్యం ప్రారంభం



అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 17 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం నర్సాపూర్, నుండి తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ యాదగిరిగుట్ట,లక్ష్మీనరసింహస్వామి,దేవస్థానాకి నూతన బస్సు సర్వీసును నేడు సోమవారం, ప్రారంభించారు, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి , ఈబస్సు సర్వీసు నర్సాపూర్, వెల్దుర్తి, తూప్రాన్,గజ్వేల్ మీదుగాయాదగిరిగుట్ట వరకు కొనసాగనుంది. దీంతో నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు యాదగిరి గుట్టకువెళ్లేందకు మరింత సౌకర్యవంతమైన రవాణా సదుపాయం అందుబాటులోకి వచ్చింది,యాదగిరిగుట్టకు వెళ్లే భక్తులు,వృద్ధులు,మహిళలు, మరియు నియోజకవర్గ ప్రజలకు ఈ బస్సు సర్వీసు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆవుల రాజిరెడ్డి, పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి రవాణా సౌకర్యాలను మరింత మెరుగు పరిచేందుకు కృషి చేస్తామనితెలిపారు,ఈసందర్భంగా ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.....




# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసే కుట్రను అడ్డుకోవాలి ఎమ్మెల్యే మాణిక్‌రావు




జహీరాబాద్, ఆగస్టు 17 ప్రజాబలం ప్రతినిధి: పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రను అడ్డుకోవాలని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు సోమవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల విషయంలో హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయకుండా ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మాణిక్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వివాహ సమయంలో ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఈ పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పథకాల కొనసాగింపుపై స్పష్టత ఇవ్వాలని, రద్దు చేసే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని కోరారు.



ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పాండుకు సంగారెడ్డి, జహీరాబాద్, అందోల్ నియోజకవర్గాలకు సంబంధించిన వినతిపత్రాలను బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, కోహిర్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం లో దరఖాస్తులు స్వీకరించిన ఎంపీడీవో శ్రీనివాస్




ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 17 ఏటూరునాగారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోనీ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించారు ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో 24 దరఖాస్తుల స్వీకరించి సమస్యలు పరిష్కరించే దిశగా ఇన్ని శాఖల అధికారులతో చర్చించారు సంబంధించిన దరఖాస్తులు ఆయా శాఖల అధికారులు తక్షణమే సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు

ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి జగదీష్ వైద్యశాఖ ఐసిడిఎస్ కరెంట్ విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ పథకాన్ని కొనసాగించాల్సిందే తులం బంగారం ఇవ్వాల్సిందే

# మాజీ MLA మెచ్చా







చంద్రుగొండ/ అశ్వరావుపేట ప్రజాబలం ప్రతినిధి:, బొగ్గుల శివ నాగిరెడ్డి :- కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కళ్యాణ లక్ష్మీ ,షాది ముబారక్ పథకాన్ని నిలిపివేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలమేరకు నేడు అశ్వారావుపేట తహసిల్దార్ కార్యాలయం ఎదుట అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు నాయకులతో కలిసి నిరసన చేపట్టారు.పలు డిమాండ్లతో కూడిన మెమొరాండంని తహశీల్దార్ అందజేశారు.

ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన వెంటేనే పేద కుటుంబాల్లో ఆడబిడ్డ వివాహం ఎంతటి ఆర్థిక భారమో గుర్తించిన, కెసిఆర్ 2014 అక్టోబర్ 02న కళ్యాణ లక్ష్మీ – షాది ముబారక్ పథకాన్ని ప్రారంభించారని.ప్రారంభంలో 51000 విలుగా ఉన్న ఆర్థిక సహాయం తర్వాత 1,00,116కు పెంచారని.ప్రభుత్వమే ఒక కుటుంబ సభ్యుడిగా భాగస్వామిగా నిలబడిందని.సుమారు 13లక్షల మంది ఆడబిడ్డలకు కెసిఆర్ మేనమామలా సహాయాన్ని అందించారని.ఆడబిడ్డలకు గొప్ప వరంగా ఈ పథకం నిలిచిందని.ఈ పథకానికి జాతీయ స్థాయిలో ప్రశంసలు సైతం లభించిందని.2023 ఎన్నికల సమయంలో కెసిఆర్ కేవలం లక్ష మాత్రమే ఇస్తున్నారు,నేను గెలిచిన రోజు నుంచి లక్షతో పాటి తులం బంగారం కూడా ఇస్తానని ఆడబిడ్డలను నమ్మబలికి నేడు అధికారంలోకి వచ్చాక హామీని అమలు చేయకపోగా..ఇప్పటికే అమలులో ఉన్న పథకాన్ని ప్రశ్నార్థకంగా మార్చేసిందని.ఆడబిడ్డలు సైతం తులం బంగారం గురించి స్థానిక కాంగ్రెస్ శాసనసభ్యులను ప్రశ్నిస్తున్న విషయం తెలుసే కావాలని ఈ పథకాన్ని ఎత్తివేయటానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.కెసిఆర్ ప్రభుత్వంలో 30రోజుల్లో ఆర్థిక సహాయం అందితే ఈ ప్రభుత్వంలో పెళ్ళై పిల్లలు పుట్టినా ఆర్థిక సహాయం అందడం లేదని,కార్యాలయాల చుట్టూ తిరగలేక ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని గుర్తుచేశారు.హైకోర్టులో గడువు లభించినప్పటికీ కౌంటర్ ఎందుకు వెయ్యలేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి,మంత్రులు లేదా ప్రభుత్వ కీలక కేసుల్లో ప్రైవేట్ న్యాయవాదుల సేవలు తీసుకునే ప్రభుత్వం పేద ఆడబిడ్డల హక్కులకు సంబంధించిన పథకం విషయంలో ఎందుకు సరిగ్గా స్పందించ లేదో చెప్పాలని డిమాండ్ చేశారు.కావాలనే ఆలస్యం చేసి పథకాన్ని నిలిపివేయాలనే ఆలోచనను మానుకోవాలని.పెండింగ్ లో ఉన్న అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఆలస్యం లేకుండా ఆర్థిక సహాయం విడుదల చెయ్యడంతో పాటు.హైకోర్టు కేసులో ప్రభుత్వం తీసుకున్న చర్యలపై స్పష్టత ఇవ్వాలని.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తులం బంగారం హామీని ఎప్పుడు,ఎలా అమలు చేస్తుంరో స్పష్టమైన ప్రకటన చెయ్యాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ZPTC జూపల్లి రమణారావు,మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి,యుఎస్ ప్రకాశ్ రావు,సంక ప్రసాద్,సర్పంచ్ నాగమణి,మాజీ సర్పంచ్ నారం రాజ్ శేఖర్,దుర్గయ్య,కలపాల బాబురావు,ఆరేపల్లి రాంబాబు,వెలేటి పార్వతి, శెట్టిపల్లి రఘురాం,శ్రీదేవి,కృష్ణ,చందా లక్ష్మీ నర్సయ్య,నరసింహం,కుమార స్వామి, చిన్నంశెట్టి రాంబాబు,అలా రాంబాబు,సాయిల వెంకటేశ్వరరావు,ఆసిఫ్,రెహ్మాన్,చిప్పనపల్లి శ్రీను,దుర్గయ్య,కుప్పల కృష్ణ,వెంకటేశ్వరరావు, రవి,వెంకటేష్,తల్లాడ వెంకటేశ్వరరావు ,రాంబాబు, కూరపాటి నరేష్,రమేష్, ధర్మ, వెంకన్న, డాక్టర్ వెంకటేశ్వరరావు, ముక్కయ్య,బన్ను,ప్రదీప్ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

## ప్రారంభించిన గ్రామ సర్పంచి స్వప్న సురేందర్ గౌడ్



అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 17 ప్రజాబలం సంగారెడ్డి జిల్లా : పుల్కల్ మండల పరిధిలోని ఎస్ ఇటిక్యాల గ్రామంలో నిన్న ఆదివారం బేగరీ అనిల్ , తండ్రి,నర్సయ్య ,ఇందిరమ్మ ఇల్లునూతనంగానిర్మించుకోవడం జరిగింది,ఇల్లుప్రారంభోత్సవానికి మండల పార్టీ అధ్యక్షుడు మల్లన్న గారి దుర్గారెడ్డికి ఆహ్వానం పంపినప్పటికీ, ఆయన కొంచెం వేరే పనిలో బిజీగా ఉండి, కొంచెం లేటుగారావడంతో, గ్రామ సర్పంచి స్వప్న సురేందర్ గౌడ్, ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గృహాన్ని రిబ్బన్ కట్ చేసిప్రారంభించారు,ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామ ఉపసర్పంచి కోరుమని స్వరూప, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ మిన్పూర్ బాలయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కంగారి రాంశెట్టి, వార్డ్ మెంబర్ తెనుగు మెకానిక్ వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాచిరెడ్డి గారి చెన్నారెడ్డి, నాయకుడు కళాలి సురేందర్ గౌడ్, ఇందిరమ్మ ఇల్లు కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com